మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in
RNI No:TELTEL:82083
అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 08 శుక్రవారం నవంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 53
Navabhoomi daily fallows..

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



## 2 సార్లు కుటుంబ సర్వే
# ఎందుకు?

- తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండోసారి కుటుంబసర్వే
- కేసీఆర్ చేయించిన సమగ్ర సర్వే ఏమైంది?
- 3 కోట్ల మంది ప్రజల వివరాలేమయ్యాయి
- ఆ సర్వే ఫలితాలు ఎందుకు బహిర్గతం కావడం లేదు
- మళ్లీ కుటుంబసర్వే ఎందుకు చేయించాల్సి వచ్చింది?

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, భూ యాజమాన్య, వృత్తి సంబంధమైన కచ్చితమైన సమాచారం సేకరించాలని తెలంగాణలోని గత ప్రభుత్వం భావించింది.తెలంగాణ ఏర్పడ్డాక రెండోసారి కుల గణన చేస్తున్నారు.
కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు పడితే, తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు? అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది? అంత హడావుడి చేసి చేపట్టిన ఆ సర్వే ఫలితాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు?
2014 ఆగస్టు 19న తెలంగాణలో ఒక సందడి వాతావరణం ఏర్పడింది. ఆరోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు. పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు.



## జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో
# కొట్టుకున్న ఎమ్మెల్యేలు

- రసాభాసాగా జమ్ముకశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు
- తొలిరోజు నుంచే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా పునరుద్ధరణ అంశాలపై గందరగోళం
- అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పిస్తూ సభలో వాగ్వాదం
- తోపులాట..తర్వాత కలియబడ్డ ఎమ్మెల్యేలు మార్షల్ వచ్చినా ఫలితం లేక సభ వాయిదా

2

శ్రీనగర్-నవభూమిబ్యూరో: జమ్ముకశ్మీర్ అసెంబ్లీ సమావేశాలు రసాభాసాగా కొనసాగుతున్నాయి. ఆరేళ్ల తర్వాత సీఎం ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో జరుగుతున్న ఈ సమావేశాల్లో తొలిరోజైన సోమవారం నుంచే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా పునరుద్దరణ అంశాలపై గందరగోళం నెలకొంది.గురువారం అయిదోరోజు అసెంబ్లీలో ఆర్టికల్

## ఇండియా కూటమిలోకి
# జగన్,నవీన్?

- జమిలి ఎన్నికలు జరిగితే చిన్న పార్టీలన్నీ కూడా
- ఏదో ఒక జాతీయ కూటమిలోకి సర్దుకోవాల్సిందే
- అందుకే వైసీపీ నేత జగన్,బీజేడీ నేత నవీన్
- ఇండియా కూటమిలో కలిసిపోయే అవకాశం
- ఇండియా కూటమి కూడా చిన్న పార్టీలకు ఎర

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:మరో రెండు న్నరేళ్లలో జమిలి ఎన్నికలు దేశంలో జరగబోతున్నాయని ఢిల్లీలో భారీ ఎత్తున ప్రచారం అయితే సాగుతోంది. కేంద్ర పార్లమెంటరీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నవంబర్ 25 నుంచి మొదలయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలోనే జమిలి ఎన్నికల బిల్లుని సభ ముందుకు తెస్తామని ప్రకటించారు.
ముందు బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన తరువాత ఎన్నికలకు సంబంధించిన రోడ్ మ్యాప్ అంతా రెడీ చేస్తారు అని అంటున్నారు. ఇక దేశంలో ఈసారి ఎన్నికలు రెండు భారీ కూటముల మధ్యనే అని అంటున్నారు. జమిలి ఎన్నికలు అంటే ప్రాంతీయ పార్టీలు అన్నీ కూడా ఏదో ఒక జాతీయ కూటమిలోకి సర్దుకోవాల్సిందే అని అంటున్నారు. దాంతో అనేక రకాలైన ఊహాగానాలూ ప్రచారమూ సాగుతోంది. ఎన్డీయే కూటమిలో ఇప్పటికే చాలా పార్టీలు ఉన్నాయి. తెలుగు రాజకీయాల్లో చూస్తే కనుక ఏపీలో టీడీపీ జనసేన ఎన్డీయేతో కొనసాగుతున్నాయి. 2027లో జమిలి ఎన్నికలు జరిగినా ఈ పార్టీలు అన్నీ కలసి పోటీ

## రంగంలోకి
# ఐప్యాక్



- వైసీపీ పార్టీని గెలిపించే బాధ్యత భుజాలపై వేసుకున్న ప్రశాంత్ కిశోర్
- 2029లో మళ్ళీ ఈ పార్టీ గెలవాలంటే బాగా కసరత్తులు అవసరం
- ఐప్యాక్ పొలిటికల్ కన్సల్టెన్సీ సపోర్ట్ కావాలని జగన్ ఆలోచన

2

అమరావతి-నవభూమిబ్యూరో:2019 ఎన్నికల్లో యావత్ దేశమే ఊహించని రీతిలో 151 సీట్లతో అధికారంలోకి రావడానికి.. 2024 ఎన్నికల్లో జగన్ కూడా కల కనని రీతిలో క్రికెట్ టీమ్కు పరిమితం కావడానికి కర్త, కర్మ..
క్రియ అన్నీ ఐప్యాక్ వల్లనే అన్నది అందరికీ తెలిసిందే. ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీ నుంచి అవుట్ అయిపోయిన ఐప్యాక్ ఇప్పుడు మళ్ళీ సీన్లోకి ఎంటర్ అవుతోంది అని తెలుస్తోంది వైఎస్ జగన్ ఈ సంస్థతో దోస్తీ కట్టనున్నారుట. 2029లో ఎలా అయినా మళ్ళీ గెలిచి అధికార పీఠం చేజిక్కుంచుకోవాలన్న ఆలోచనతోనే ఐప్యాక్ను తిరిగి రంగంలోకి జగన్ దించుతున్నట్టు తెలుస్తోంది.
మొట్టమొదటి సారిగా 2014లో ఆంధ్రాలలోకి ఐప్యాక్ అడుగుపెట్టింది. ఐప్యాక్.. దేశంలోని ప్రముఖ పొలిటికల్ కన్సల్టెన్సీ ఇది. గతంలో ఈ కన్సెల్టెన్సీ చాలా పార్టీలకు, చాలా రాష్ట్రాల్లో పని చేసింది. ప్రశాంత్

# జైలుకు వెళ్తే యోగా చేస్తా

- మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- ఫార్ములా ఈ రేసింగ్ ఆరోపణలకు స్పందన
- పెడితే పెట్టండి.. నన్ను అరెస్ట్ చేస్తే చేసుకోండి
- నాకేం ఫరక్ పడదు..2,3నెలలు జైల్లో ఉంటా
- జైలులో యోగా..బయటికి వచ్చాక పాదయాత్ర

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
జైలుకు పంపితే యోగా చేసుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ రేసింగ్ విషయంలో తనపై ఆరోపణలు చేస్తున్న వేళ తాజాగా తెలంగాణ భవన్లో కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసు పెడితే పెట్టండి.. నన్ను అరెస్ట్ చేస్తే చేసుకోండి. నాకేం ఫరక్ పడదు. ఓ రెండు నెలలు, మూడు నెలలో జైలులో పెట్టి పైశాచికానందం పొందుతానంటే నాకేం అభ్యంతరం లేదు. జైలులో యోగా చేసుకొని బయటికి వచ్చాక పాదయాత్ర చేస్తా అన్నారు.
ఏసీబీ నుంచి నాకు ఎలాంటి నోటీసు రాలేదు. అటెన్షన్, డైవర్షన్ సీఎం రేవంత్ రెడ్డి ఇవన్నీ చేస్తున్నారు. నా మీద ఎందుకు కేస్ పెడతారు..? హైదరాబాద్ను అంతర్జాతీయంగా పేరు తెచ్చినందుకు పెడతావా? లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకా? బెంగళూరు కన్నా ఐటీ ఎగుమతులను పెంచినందుకా? ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించినందుకా? ఎందుకు కేసు పెడతావు అని ప్రశ్నించారు. సీఎం రేవంత్.. హైదరాబాద్ ఇమేజ్ నీ వల్ల దెబ్బతింటోంది. సిగ్గు తెచ్చుకో అంటూ ఘాటుగా స్పందించారు కేటీఆర్.

# అసెంబ్లీ సమావేశాలకు వెళ్లను

- మైక్ ఇవ్వనప్పుడు సమావేశాలకు వచ్చి ఏమి ప్రయోజనం..క్లారిటీ ఇచ్చిన జగన్
- గత ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చినవాళ్లకు
- ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించిన జగన్
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తారన్న ఆందోళనతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు
- ప్రతిపక్ష నాయకుడికి మైక్ ఇస్తేనే ప్రజా సమస్యలు చెప్పే అవకాశం ఉంటుంది..సమస్యలు తీరుతాయి



అమరావతి-నవభూమిబ్యూరో : ఆంధ్రప్రదేశ్కు ఐదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్ తాజాగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుపై క్లారిటీ ఇచ్చారు.రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది. నాటి ఎన్నికల్లో 151 సీట్లతో ఘన విజయం సాధించిన వైఎస్ జగన్ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు మాత్రమే ఓటర్లు పరిమితం చేశారు.
చంద్రబాబు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలు ఇప్పటి వరకు రెండు సార్లు జరుగగా ఒకసారి ప్రమాణ స్వీకారానికి వచ్చి వెళ్లిపోయారు. ఆతరువాత జరిగిన అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరుకాలేదు. కొద్దిరోజుల్లో జరుగనున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరు అవుతారా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో మీడియా సమావేశంలో గురువారం క్లారిటీ ఇచ్చారు.
గత ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చినవాళ్లకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడాన్ని మరోసారి ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తారన్న ఆందోళనతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని, ప్రతిపక్ష నాయకుడికి మైక్ ఇస్తేనే ప్రజా సమస్యలు చెప్పే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం వైసీపీకి మైక్ ఇచ్చే పరిస్థితి లేనప్పుడు అసెంబ్లీ సమావేశాలకు పోవడం ఏం ఉపయోగమని స్పష్టత నిచ్చారు. ఇకపై అసెంబ్లీ సమావేశాల సమయంలో మీడియా ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తామని వెల్లడించారు.

## నాటు బాంబు, లక్ష్మీ బాంబు కాదు
# ఆటమ్ బాంబ్ పేలబోతోంది

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు
- రాజకీయ బాంబు పేలబోతుందన్న వ్యాఖ్యలకు నవ్వుకున్న బీఆర్ఎస్
- తప్పు చేయకపోతే మీకు అంత ఉలిక్కిపాటు ఎందుకని కేటీఆర్ను ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరోక్ష వ్యాఖ్యలు

2



వర్ధన్నపేట-నవభూమి: వర్ధన్నపేట సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ బాంబు పేలబోతుందని తాను చేసిన వ్యాఖ్యలను చూసి నవ్వారని, పేలబోయేది నాటు బాంబ్ కాదు.. లక్ష్మీ బాంబ్ కాదు.. ఆటమ్ బాంబ్ పేలబోతుందని మంత్రి పొంగులేటి మరోసారి బాంబు పేల్చారు. తప్పుచేసిన వారిని చట్టం వదిలి పెట్టదని, తాను కానీ.. ముఖ్యమంత్రి కానీ ఎవరి పేరు ప్రకటించ లేదని, తప్పు చేయకపోతే మీకు అంత ఉలిక్కిపాటు ఎందుకని కేటీఆర్ను ఉద్దేశించి మంత్రి పరోక్ష వ్యాఖ్యలు చేశారు.
ఆస్తులు పెంచుకోవడం కోసం పేదల సొమ్ము విదేశాలకు పంచిన వారిని చట్టం వదలదని,

## ఏపీలో కరెంట్ చార్జీలను
# పెంచే ప్రసక్తే లేదు

- గత ప్రభుత్వం వల్లే పేదలపై విద్యుత్ భారం
- విద్యుత్ రంగంపై రూ .1.25 లక్షల కోట్ల అప్పు
- తలసరి కరెంట్ వినియోగం కూడా పెంచాం
- సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

2



అమరావతి-నవభూమిబ్యూరో : ఏపీలో కరెంట్ చార్జీలను పెంచే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం వల్లే పేదలపై విద్యుత్ భారం పడిందని ఆయన తెలిపారు.
అయితే విద్యుత్ రంగంపై రూ .1.25 లక్షల కోట్ల అప్పు ఉందన్నారు. 1998లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చానని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. తలసరి కరెంట్ వినియోగం కూడా పెంచినట్టు తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాను. గత ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డారు. అంతేకాక..రాష్ట్ర గల్లా పెట్టేను సైతం ఖాలీ చేశారు.
ఒక్క యూనిట్ కూడా వాడకుండా వేల కోట్లు చెల్లించారు. చరిత్రలో గుర్తుండి పోయేలా అమరావతి ఉద్యమం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా డైవర్ట్ చేశారు. రాష్ట్రంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారు. ప్రస్తుతం ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం

## మాజీ మంత్రి మల్లారెడ్డికి
# ఈడీ నోటీసులు

- పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయించారనే ఈడీ అభియోగం
- గత సంవత్సరం జూన్లో మల్లారెడ్డిపై సోదాలు
- కీలక డాక్యుమెంట్లు,పెన్డ్రైవ్లు,హార్డ్డిస్కులు స్వాధీనం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇవాళ నోటీసులు జారీ చేశారు.పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయించారనే అభియోగాలపై మల్లారెడ్డికి ఈడీ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. అయితే ఈ విషయంపై ఈ రోజు జరిగే విచారణకు హాజరు కావాలని మల్లారెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. దీంతో ఈడీ ఎదుట విచా రణకు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీకి ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం.

# ట్రంప్ టెంపుల్!

- జనగామ జిల్లాలో గుడి కట్టిన అభిమాని
- ఎన్నికల్లో గెలవాలని నిత్యపూజలు,ఉపవాస దీక్షలు
- బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన కృష్ణ,ట్రంప్కు వీరాభిమాని..ఏకంగా గుడి కట్టి పూజలు

2



జనగామ-నవభూమిబ్యూరో
అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్కు తెలంగాణలోనూ వీరాభిమానులున్నారు. ఆయన కోసం ఏకంగా గుడి కట్టేశాడు జనగామ జిల్లా వాసి. అంతే కాదు.. నిత్యపూజలు చేశాడు.ఉపవాస దీక్షలో ఉన్నాడు. కానీ 2020 ఎన్నికల్లో ట్రంప్ ఓటమిని భరించలే దు మనోవేదనతో మృతి చెందాడు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన బుస్స రాములు, సావిత్రి దంపతుల కుమారుడు కృష్ణ.. డొనాల్డ్ ట్రంప్కు వీరాభిమాని.2019లో.. మీరంటే ఇష్టం.. మిమ్మల్ని కలవాలని ఉంది.. అని కృష్ణ ఎక్స్లో పోస్ట్ పెట్టాడు.ఆ పోస్టుకు డొనాల్డ్ ట్రంప్ స్పందించి.. ఓకే చెప్పారు. తన మెసేజ్కు రిప్లై ఇవ్వడంతో.. కృష్ణ ఆనందానికి అవధులు లేవు.కృష్ణ.. తన ఇంటి నిండా అమెరికా అధ్యక్షుడి పోస్టర్లు, స్టిక్కర్లు అతికించాడు. ట్రంప్ పేరు ఉన్న టీ షర్టులను ధరించేవాడు. గ్రామస్తులంతా ఆయనను ట్రంప్ కృష్ణ అని పిలిచేవారు.

## వైసీపీ సంచలన
# నిర్ణయం!

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో
- వైసీపీ పోటీ చేయడం లేదు
- మాజీ మంత్రి పేర్ని నాని వెల్లడి



అమరావతి-నవభూమిబ్యూరో: వైసీపీ సంచలన నిర్ణయం తీసుకుంది. గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పోటీ చేయడం లేదని మాజీ మంత్రి పేర్ని నాని ప్రకటించారు. ఉభయగోదావరి జిల్లాలు, కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ నుంచి వైసీపీ

-మిగతా 2లో

## నిందితుడితో బిర్యాని తిన్నందుకు
# 7గురు పోలీసులపై వేటు

- రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ కోర్టుకు హాజరు పర్చి రిమాండ్కు తరలించే క్రమంలో మార్గమధ్యలో భోజనం
- గన్నవరంలోని క్రాస్ రోడ్స్ రెస్టారెంట్లో అనిల్కు పోలీసులు రాజమర్యాదలు
- ఫొటోలు తీస్తున్న టీడీపీ కార్యకర్తల ఫోన్లు లాక్కొన్న పోలీసులు
- టీడీపీ పార్టీ దృష్టికి,పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన కార్యకర్తలు

2

అమరావతి-నవభూమిబ్యూరో : వైసిపి హయాంలో రాజకీయ ప్రత్యర్థులపై ఓ రేంజ్లో విరుచుకుపడ్డారు



# ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ డీఈవో



మహబూబ్‌నగర్‌–నవభూమి: ఓ ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్‌గురువారం ఏసీబీకి( పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉపాధ్యాయుడికి దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈఓకు విజ్ఞప్తి చేశాడు. డీఈవో రూ.50,000 లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్‌ను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న డీఈవో ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఇస్తుండగా డీఎస్పీ కృష్ణ గౌడ్ బృందం డీఈఓను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రూ.50 వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.



## రేవంత్ ఉడుత ఊపులకు అదర బెదర



హైదరాబాద్‌–నవభూమి: బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన ఫార్ములా వన్ రేసింగ్ వ్యవహారంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో నాటి ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఉచ్చు బిగుస్తుందంటూ ఓ చర్చ అయితే వాడి వేడిగా అలాంటి వేళ గురువారం తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ ఎమ్మెల్యేల మీడియా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. తాను జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తనను జైల్లో పెట్టి సీఎం రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతానంటే అందుకు రెడీగా ఉన్నానని ఆయన తెలిపారు. రెండు మూడు నెలల్లో జైల్లో ఉంటే ఏమవుతుందని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రశ్నించారు. మంచిగా యోగా చేసుకుని బయటకు వస్తానన్నారు.అనంతరం తాను పాదయాత్ర చేసేందుకు సిద్ధమవుతానని పేర్కొన్నారు. అయితే టార్గెట్ కేటీఆర్‌పై కాదు.. ప్రజా సమస్యలపై పెట్టాలంటూ పరోక్షంగా ఆంధ్రజ్యోతి వార్తను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. ఏసీబీ నుంచి తనకు ఎలాంటి నోటీసు రాలేదన్నారు. తనకు న్యూస్ పేపర్ల నోటీసులే వస్తున్నాయని వ్యంగ్యంగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ ఉడుత ఊపులకు భయపడేది లేదని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. తనపై విచారణకు గవర్నర్ అనుమతి ఇస్తే.. ఆయన విచక్షణకు వదిలేస్తానన్నారు. రాజ్ భవన్ వేదికగా బీజేపీ, కాంగ్రెస్ ములాఖత్ బయట పడిందని మండిపడ్డారు.

## కానిస్టేబుల్ కొట్టాడని వ్యక్తి ఆత్మహత్య.. అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత



మెదక్ –నవభూమి: మెదక్ జిల్లా( అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన తలారి కిషన్ తన ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. కిషన్‌ను కానిస్టేబుల్ కొట్టడంతో మనస్తాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు.హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సంఘటన స్థలంలో పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. కాగా, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టడంతో పరిస్థితులు ఉద్రిక్తతగామారాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అప్పు తీర్చకుంటే భార్యాకూతుళ్లను వివస్త్రలను చేస్తామంటూ వేధింపులు.. గోదావరిలో దూకి తండ్రి, కూతురు మృతి




హైదరాబాద్‌–నవభూమి: చేసిన అప్పు ఓ కుటుంబం పాలిట శాపంగా మారింది. అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ న్యాల్ కల్ రోడ్డులో నివాసం ఉండే వేణు(50) చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య అనురాధ, కూతురు పూర్ణిమ (24) ఉన్నారు. కాగా, వ్యాపార నిమిత్తం స్థానిక వడ్డీ వ్యాపారులు రోషన్, వికాస్ వద్ద రెండేళ్ల కింద రూ.3 లక్షల అప్పు తీసుకున్న వేణు మొత్తానికి వడ్డీతో సహా అసలు చాలావరకు కట్టాడు.అయినా వడ్డీ, చక్రవడ్డీల కింద జమ చేసి ఇంకా అప్పు కట్టాలని లేదంటే భార్యాకూతుళ్లను అందరిలో వివస్త్రలను చేస్తామని బెదిరించారు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వేధింపులు తట్టుకోలేక వేణు కుటుంబం బాసర వద్ద గోదావరిలో దూకారు. గమనించిన స్థానిక జాలరులు అనురాధను అతి కష్టం మీద కాపాడారు. వేణు మృతదేహం లభించింది. కూతురు పూర్ణిమ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## సిరిసిల్ల జిల్లాలో అమానవీయ ఘటన.. కొడుకు పైసలు ఇయ్యలేదని తల్లిని కిడ్నాప్ చేసిన కాంట్రాక్టర్

రాజన్నసిరిసిల్ల–నవభూమి:రాజన్న సిరి సిల్ల జిల్లాలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. తీసుకున్న డబ్బులివ్వడం లేదని మహారాష్ట్రకు చెందిన ఓ కాంట్రాక్టర్ బరితెగించాడు. ఏకంగా మేస్త్రీ తల్లిని బలవంతంగా తమ వెంట( తీసుకెళ్లాడు. ఈ సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేము లవాడ అర్బన్ మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన పల్లపు శ్రీను అనే వ్యక్తి బండ పని మేస్త్రీగా పనిచేస్తున్నాడు. కాగా, మహారాష్ట్రకు చెందిన లాలు దేవకర్ అండ్ టీం కర్ణాటకలో చెరుకు తోటలను కోసే పనులను కాంట్రాక్టు తీసుకున్నారు.ఇందుకోసం కూలీలు అవసరం ఉండగా.. శ్రీను, అతడి సోదరుడిని సంప్రదించారు. ప్రస్తుతం శ్రీను, అతని సోదరుడు ఛత్తీస్‌గఢ్‌లో కూలీ పనులు చేస్తున్నారు. అయితే లాలు దేవకర్‌కు సంబంధించి కర్ణాటకలోని చెరుకు తోట కొట్టడానికి కావాల్సిన కూలీల కోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కూలీలతో శ్రీను ఒప్పందం కుదిర్చాడు. దీనికి మధ్య వర్తిత్వంగా శ్రీను వ్యవహరించాడు. ఇందుకోసం లాలు దేవకర్ రూ.3.80 లక్షలను కూలీలకు చెల్లించాడు. అయితే కూలీలు పనులకు రాకపోవడంతో లాలు దేవకర్‌కు, కొడుముంజకు చెందిన శ్రీను, అతడి సోదరునికి మధ్య వివాదం చోటుచేసుకుంది. తన డబ్బులు తిరిగి చెల్లించాలని లాలు దేవకర్ శ్రీను అతడి సోదరుడిపై ఒత్తిడి చేశాడు.



## రేవంత్‌కు ఫ్యాన్స్ బిగ్ సర్‌ప్రైజ్.. జీవితంలో గుర్తుండిపోయేలా బర్త్‌డే కానుక




హైదరాబాద్‌–నవభూమి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ... రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నేత. పదేళ్ల పాటు అధికారం కోల్పోయిన కాంగ్రెస్‌ను తిరిగి గద్దెనెక్కేలా చేశారు రేవంత్. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ దిగువ స్థాయి శ్రేణులను కూడా కలుపుకుంటూ పోతూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేశారు. మొత్తానికి అనుకున్నది సాధించిన రేవంత్.. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేస్తున్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు.
సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు రేవంత్. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే తెలంగాణ సీఎం పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బిగ్ సర్‌ప్రైజ్ ఇవ్వాలని ఫ్యాన్స్ డిసైడ్ అయ్యారు. దీంతో జీవితంలో ఆయనకు గుర్తుండుపోయేలా ఓ కానుకను ఇచ్చారు. సైకత శిల్పాలకు ఫేమస్ అయిన ఒడిశాలోని పూరి బీచ్‌లో రేవంత్ సైకత శిల్పాన్ని వేయించి.. ఆయనకు బర్త్‌డే కానుకను అందజేశారు.ప్రస్తుతం రేవంత్ రెడ్డికి వచ్చిన ఓ స్పెషల్ కానుక మాత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్.. రేవంత్ రెడ్డి పట్ల వెరైటీగా తన అభిమానాన్ని చాటుకున్నారు. సీఎంకు ఆయన ఇచ్చిన అపురూపమైన బహుమతి ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇంతకీ సాయి కుమార్.. రేవంత్‌కు ఇచ్చిన బహుమతి ఏంటో ఇప్పుడు చూద్దాం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఒరిస్సాలోని సముద్రతీరం పూరీ బీచ్‌లో సైకత శిల్పాన్ని ఆవిష్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్. బీచ్‌లో ఇసుకతో రేవంత్ రెడ్డి చిత్రాపటాన్ని వేసి.. దానిపై హ్యాపీ బర్త్‌డే రేవంత్ అన్న .. తెలంగాణ సీఎం అంటూ రాశారు. బెస్ట్ విషెస్ ఫ్రమ్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అంటూ అందులో పేర్కొన్నారు.

# 2 సార్లు కుటుంబ సర్వే ఎందుకు?

(1వపేజీ తరువాయి)ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు సెలవులు పెట్టారు. టిక్కెట్లు దొరకని, డబ్బు పెట్టుకోలేని వారు మహారాష్ట్ర నుంచి సైకిల్ తొక్కుకుంటూ తెలంగాణ వచ్చి సర్వేల్లో పాల్గొన్నారు. లండన్, గల్ఫ్ దేశాల నుంచి విమానాల్లో వచ్చి మరీ సర్వేలో పాల్గొన్నారు.
ఆ రోజు సర్వే సమయానికి ఇంట్లో లేకపోతే మనం తెలంగాణ వాళ్లం కాకుండా పోతాం అనేంతగా దాని గురించి ప్రచారం జరిగింది.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, భూ యాజమాన్య, వృత్తి సంబంధ అంశాలకు సంబంధించిన కచ్చితమైన సమాచారం కావాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు.
దీంతో 3.85 లక్షల మంది ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగించి, కోటీ ఆరు లక్షల ఫారాలు ప్రింట్ చేసి, తెలంగాణలో ఎవరూ సర్వే మిస్ కాకూడదంటూ భారీ ఎత్తున ప్రచారం చేసి, 8 అంశాలపై 94 ప్రశ్నలతో విస్తృతంగా చేసిన సర్వే అది.ఆ సర్వేలో కోటి మూడు లక్షల కుటుంబాలు పాల్గొన్నాయని అంచనా. దీని కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించి, దాదాపు 25 వేల మంది డేటా ఎంట్రీ సిబ్బందిని ఉపయోగించి, మనుషులకున్న భూముల నుంచి రోగాల వరకూ సమాచారం సేకరించి, క్రోడీకరించి, వాడుకోవడానికి వీలుగా భద్రపరిచారు.

**సర్వే కోసం ఎంత ఖర్చయింది?**

భారతదేశ చరిత్రలో ఎక్కడా ఇంత పకడ్బందీగా, ఇంత విస్తృతంగా, ఒకేరోజు సర్వే జరగలేదని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) తమ శిక్షణా తరగతుల్లో చెప్పేంతగా జరిగిన సర్వే అది. లిమ్కా బుక్ రికార్డులకూ ఎక్కిన సర్వే అది. ప్రభుత్వ రంగ సాఫ్ట్ వేర్, డేటా ఇన్ఫర్మేటిక్స్ విభాగం వారికి అయితే అదొక కేస్ స్టడీ.

**ఈ సర్వేపై కోర్టుల్లో పదుల సంఖ్యలో కేసులు కూడా వేశారు.**

ఆ సర్వేల ఫారాల ప్రింటింగుకే 6 కోట్లరూపాయలు ఖర్చయింది. డేటా ఎంట్రీకి కాలేజీల గదులు వాడుకున్నారు. సర్వే చేసిన వారంతా ప్రభుత్వ సిబ్బంది కాబట్టి అదనపు ఖర్చు లేదు. సిబ్బంది జీతాలు, డేటా స్టోరేజీ, డేటా ఎంట్రీలు మినహా మొత్తంమ్మీద 34 కోట్ల వరకూ ఖర్చు అయిందని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ అంచనా.
అయితే, ఈ సర్వే కోసం ఎంత ఖర్చు చేశారో ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు.
పాత నివేదిక ఎక్కడనే ప్రశ్నకు సమాధానం ఎవరికీ తెలియదు???.
"ఆ సర్వేపై కోర్టులో కేసులు ఉండటం వల్లనే బీఆర్ఎస్ పార్టీ బయట పెట్టలేదు. కోర్టులే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని చెప్పాయి. కానీ ఆ సమాచారాన్ని ప్రభుత్వం తన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం విస్తృతంగా ఉపయోగించింది. దేశంలో ఎవరూ పెట్టనన్ని పథకాలు తెలంగాణలో ప్రారంభం కావడానికి అదే కారణం. గొర్లు, బర్లు నుంచి రైతు బంధు వరకూ పథకాలన్నీ ఆ సర్వే వల్లనే వచ్చాయి. దానివల్లే తెలంగాణలో తలసరి ఆదాయం పెరిగింది" అని బీఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ బీబీసీతో చెప్పారు.
అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కాని, ఇప్పటి రేవంత్ ప్రభుత్వం కాని ఆ సర్వే సమాచారం బయట పెట్టలేదు. గతంలో ఆ సర్వే గురించి ఎన్నోసార్లు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు దాని గురించి మాట్లాడటం మానేసి, మళ్లీ అలాంటి సర్వేనే మొదలు పెట్టారు.
ఇదంతా ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న హడావుడి అని బీజేపీ నాయకులువిమర్శిస్తున్నారు.
"కేసీఆర్ పాలనలో సమగ్ర సర్వే పేరుతో ఒకటి చేయించారు. ఆ రిపోర్ట్ ఏమైంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ రిపోర్టును బయటపెట్టవచ్చు కదా. ఒక రిపోర్ట్ ఉండగా మళ్లీ బీసీ గణన ఎందుకు, కులాలు మారతాయా? ఇదంతా టైమ్ పాస్ వ్యవహారం" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు .

# ఇండియా కూటమిలోకి జగన్,నవీన్?

(1వపేజీ తరువాయి)చేస్తాయని అంటున్నారు.
దాంతో విపక్షంలోని వైసీపీకి ఎన్డీయేలో చోటు అయితే ఉండదు, 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి భారీగా దెబ్బ తిన్న వైసీపీ ఈసారి ఆ సాహసం చేయదని అంటున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగా పోటీ చేసినా గెలుస్తామని భావించింది. ఒక వేళ ఓడినా ఇంత దారుణమైన ఫలితం ఉంటుందని ఊహించలేదు అని అంటున్నారు. దాంతో తమకు వచ్చిన ఎంపీ సీట్లను చూపించి ఎన్డీయేలో కీలకం కావచ్చు అని భావించి ఉంటారని అంటున్నారు.
అయితే అవన్నీ తప్పు అని రుజువు అయ్యాయి. ఇక ఎన్డీయేలో బలమైన బంధం టీడీపీ జనసేనకు ఉంది. దాంతో వైసీపీ ఈసారి సోలోగా పోటీ చేస్తే తట్టుకోవడం కష్టమన్న భావన పార్టీ లోపలా బయటా కూడా సాగుతోంది. దానికి తోడు జాతీయ స్థాయిలో ఇండియా కూటమి బలంగా మారుతోంది. ఇక జగన్ కి మిత్రులుగా ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ వంటి వారు ఉన్నారు. ఈ కారణంగా జగన్ ఇండియా కూటమి వైపు రావచ్చు అని ప్రచారంలో ఉంది.అయితే అది ఇప్పట్లో ప్రకటించరని ఎన్నికలు దగ్గర చేసి ఇండియా కూటమిలోకి వైసీపీ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇటీవల హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఈవీఎంలే కారణం అన్నట్లుగా జగన్ ఆ పార్టీకి మద్దతుగా చేసిన ట్వీట్ తో ఆయన ఇండియా కూటమి వైపు ఉన్నారని అంటున్నారు.అంతే కాదు కేంద్రం ప్రవేశపెట్టబోయే వక్ఫ్ బిల్లుకు కూడా వైసీపీ మద్దతు ఇవ్వదని చెప్పి ఇండియా కూటమి రూట్‌ని ఆయన తీసుకున్నాం"ని గుర్తు చేస్తున్నారు. సో జగన్ ఇండియా కూటమికి దగ్గరగా జరుగుతున్నారని అంటున్నారు.మరో వైపు చూస్తే ఒడిషాలో కీలక నాయకుడు బిజూ జనతాదళ్ అధినేత మాజీ సీఎం నవీన్ పట్నాయక్ కూడా ఎన్డీయేకు పూర్తిగా దూరం జరిగారు. ఆయనను 2024 ఎన్నికల్లో బీజేపీ ఓడించింది. అక్కడ ఈవీఎంల మీద బిజూ జనతాదళ్ నేతలు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు ఉన్న 9 మంది రాజ్యసభ సభ్యుల మద్దతు కూడా బీజేపీకి ఇవ్వమని నవీన్ పట్నాయక్ తెగేసి చెబుతున్నారు.ఆయన ఇండియా కూటమితోనే ఉంటారని తెలుస్తోంది. ఇప్పటిదాకా నవీన్ న్యూట్రల్ పాలిటిక్స్‌ని నడిపారు. కానీ జమిలి ఎన్నికలు వస్తే మాత్రం ఆయన ఇండియా కూటమికే జై కొడతారు అని అంటున్నారు. ఇలా రెండు కీలకమైన ప్రాంతీయ పార్టీలు ఇండియా కూటమి వైపుగా వస్తాయని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో.

# రంగంలోకి ఐప్యాక్

(1వపేజీ తరువాయి)కిషోర్ నేపథ్యంలో ఈ సంస్థ ఆంధ్రా ఎన్నికల మీద ఫోకస్ చేసింది. 2014లో ఓడిపోయి వైఎస్ జగన్...ప్యాక్, ప్రశాంత్ కిశోర్ ఇచ్చిన సలహాలను, వ్యూహాలను తూచా తప్పకుండా అమలు పరిచారు. దీంతో 2019 ఎన్నికల్లో విజయ దుందుభి మోగించారు. అభ్యర్థుల ఖరారు నుంచి వ్యూహాల వరకు అన్నింటిలోనూ ఐప్యాక్ చెప్పినట్టుగా చేశారు జగన్. అయితే ఇదే ఐప్యాక్ సలహాలు, వ్యూహాలు 2024 ఎన్నికల్లో బెడిసి కొట్టాయి. ఐప్యాక్ సూచనలతో భారీగా అభ్యర్థుల మార్పు చేశారు. అయినా ఫలితం దక్కలేదు. ఎన్నికలకు కొన్ని రోజుల ముందు జగన్ ఓడిపోబోతున్నాడని ప్రశాంత్ కిషోర్ కూడా చెప్పారు. దీనికి కారణం ఒకరకంగా గతంలో ఐప్యాక్ లో కీలకంగా పని చేసిన ప్రశాంత్ కిషోర్.. తర్వాత ఆ సంస్థకు దూరం అవడం కూడా కావచ్చును. ఇది 2024 ఎన్నికల ఫలితాలమీద బాగా ఎఫెక్ట్ చూపించింది. 151 సీట్లు ఎక్కడ.. 11 స్థానాలు ఎక్కడ..? ఎక్కడ్నుంచి ఎక్కడికి పడిపోయారో చూస్తేనే ఐప్యాక్ వ్యూహ రచన ఎలా ఉందనేది ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వైసీపీ గెలిచినప్పుడు క్రెడిట్ ఐప్యాక్కు ఎంత వచ్చిందో తెలియదు కానీ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయినప్పుడు మాత్రం అపవాదు మూటగట్టుకుంది. ఐప్యాక్ కారణంగానే వైసీపీ ఇంత ఘోరంగా ఓడిపోయిందనే విమర్శలు వచ్చాయి.
అలాంటిది.. 2029 లో కూడా ఇదే ఐప్యాక్తో కలిసి అడుగులు వేయడానికి జగన్ సిద్ధమయ్యారు. పార్టీలో నేతలకు ఇది ఇష్టం లేకపోయినా...ఎవ్వరు ఏమనుకున్నా జగన్ మాత్రం మళ్ళీ ఐప్యాక్నే నమ్మకోవాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. దీనికి కారణం 2024 ఎన్నికల ముందు ఐప్యాక్ డిజైన్ చేసిన క్యాంపెయిన్లు జగన్కు నచ్చడమే అని చెబుతున్నారు ముఖ్యంగా.. 'జగనన్నే మా భవిష్యత్తు', 'మా నమ్మకం నువ్వే జగన్', 'జగనన్న సురక్ష', 'జగనన్న ఆరోగ్య సురక్ష' 'వై ఏపీ నీడ్స్ జగన్' 'సిద్ధం', 'మేమంతా సిద్ధం' వంటి క్యాంపెయిన్లు డిజైన్ చేయడంలో ఐప్యాక్ కీలక పాత్ర పోషించిందని...అందుకే జగన్ మళ్ళీ దాన్నే రంగంలోకి దించాలని చూస్తున్నారని అంటున్నారు.ఐప్యాక్ అనేది ఎన్నికల వ్యూహకర్తగా పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్ నెలకొల్పారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఒకప్పుడు దీనిని ఉపయోగించుకున్నా రు. ఐప్యాక్లో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సుమారు 500పైగా మంది పనిచేస్తున్నట్టుగా సమాచారం. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఐప్యాక్ టీమ్ అంచనా వేస్తుంది. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులతో ఈ టీమ్ ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటుంది. రాజకీయ పార్టీ విజయానికి కారణమయ్యే అనేక అంశాలు ఉన్నప్పటికీ, కన్సల్టెన్సీ సంస్థలు ఈ కాలంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సర్వేలు, డేటా క్రంచింగ్, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఇతర పనుల్లో సహాయం చేయడానికి కన్సల్టెన్సీలు ఉపయోగపడుతున్నాయి. ప్రజల్లోకి దూసుకెళ్లేలా పంచ్ ఉండేలా కొటేషన్స్ కూడా నేతల నోటితో పలికిస్తాయి ఈ సంస్థలు.2024 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైఎస్ జగన్.. ఇప్పుడు మళ్లీ ప్రశాంత్ కిషోర్ పాత టీంతోనే పని చేయాలనుకుంటున్నారు. ఎన్నికల తర్వాత ఐప్యాక్ తో ఒప్పందం ముగిసింది. దీంతో ఇప్పటి వరకు పార్టీకి ఇది దూరంగా ఉంది. అయితే ఇప్పుడు మళ్ళీ ఈ సంస్థతో జగన్ ఒప్పందం చేసుకున్నట్టుగా వార్తలు వస్తున్నాయి.2014–19 వరకు సక్సెస్ అయిన వ్యూహాలను మళ్లీ అమలు చేసే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. గతంలో నవరత్నాలను కూడా ఐప్యాకే డిజైన్ చేసింది. 2019 విజయంలో నవరత్నాల స్కీమ్స్ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఈ సారి కూడా మళ్లీ అలాంటి స్కీమ్స్ తీసుకువచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. దాంతో పాటూ కూటమి ప్రభుత్వ ఫెయిల్యూర్స్ ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా వ్యూహాలు రచించనుంది ఐప్యాక్. అలాగే వైసీపీ పార్టీలో అభ్యర్థులను కూడా ఈ కన్సల్టీనే నిర్ణయిస్తుందని చెబుతున్నారు.

## వైసీపీ సంచలన నిర్ణయం!

(1వపేజీ తరువాయి)తప్పుకుందని అన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హయాంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వినియోగించిన అవకాశం లేదని అన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయి అని నమ్మకం లేదని చెప్పారు.

## జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో కొట్టుకున్న ఎమ్మెల్యేలు

(1వపేజీ తరువాయి) 370పై పెద్ద రచ్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పిస్తూ సభలో వాగ్వాదానికి దిగారు.
అవామీ ఇత్తెహాద్ పార్టీ ఎమ్మెల్యే, జైల్లో ఉన్న బారాముల్లా ఎంపీ ఇంజనీర్ రషీద్ సోదరుడు ఖుర్షీద్ అహ్మద్ షేక్ ఆర్టికల్ 370ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడంతో సభలో రగడ మొదలైంది. ఈ నిరసన ప్రదర్శనపై సభలో బీజేపీ ప్రతిపక్షనేత సునీల్ శర్మ అభ్యంతరం వ్యక్తం చేశారు.
దీంతో సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు గొడవకు దిగారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వెంటనే మార్షల్స్ జోక్యం చేసుకొని గొడవపడుతున్న ఎమ్మెల్యేలను బలవంతంగా దూరం తీసుకెళ్లారు. దీంతో సభ కొద్దిసేపు వాయిదా పడి, తర్వాత మళ్లీ ప్రారంభమైంది. కాగా ఎమ్మెల్యేల ముష్టియుద్ధానికి దిగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## నాటు బాంబు, లక్ష్మీ బాంబు కాదు

(1వపేజీ తరువాయి)ఆటమ్ బాంబ్ పేలబోతోంది.చట్టం తనపని తాను చేసుకుంటదని పొంగులేటి వ్యాఖ్యానించారు. 55 కోట్ల రూపాయల పేదల సొమ్ము ఇక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందో త్వరలోనే బయట పడుతుందని మంత్రి చెప్పారు. అవి ఎవరు తీసుకున్నారో బయట పెడతామని, పేదలను మరిచిపోయి అధికార దాహంతో ఎలాంటి కుట్రలు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై మంత్రి మండిపడ్డారు. ప్రజా క్షేత్రంలో తప్పకుండా దోషులుగా నిలబడాల్సిందేనని, కారు కూతలు కూస్తున్న నేతలు ఏ టైర్ కింద తల పెడతారని మంత్రి పొంగులేటి బీఆర్ఎస్ నేతలను సూటిగా ప్రశ్నించారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డికి ఈడీ నోటీసులు

(1వపేజీ తరువాయి)కాగా, గత సంవత్సరం జూన్‌లో మల్లారెడ్డిపై సోదాలు జరిపిన ఈడీ కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకున్నారు. పీజీ మెడికల్ సీట్లు అక్రమంగా బ్లాక్ చేసినట్లు గుర్తించారు. తెలంగాణలో పలు మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు విక్రయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. అందులోభాగంగా గతేడాది జూన్‌లో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీతోపాటు కార్యాలయాలపై ఈడీ సోదాలు నిర్వహించింది.
అలాగే 12 మెడికల్ కాలేజీల్లో సైతం సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్‌డిస్కులను సైతం ఈడీ స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలోని 10 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు.. ఈడీ తన సోదాల్లో గుర్తించింది. దాంతో దీనిపై వివరణ ఇవ్వాలంటూ మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డితోపాటు వివిధ ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఈడీ నోటీసులు జారీ చేసింది. కాగా, ఈడీ నోటీసులు మల్లారెడ్డి ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. రాష్ట్రంలో మొత్తం 10 మెడికల్ కాలేజీల్లో 45 సీట్లు బ్లాక్ చేసి అమ్ముకున్నట్లు ఈడీ గుర్తించింది

## ట్రంప్ టెంపుల్!

(1వపేజీ తరువాయి)ఊళ్లో రెండెకరాల భూమిలో వ్యవసాయం చేసేవాడు. అతని తల్లిదండ్రులు తూప్రాను వలసెళ్లారు. వారి వద్దకు వెళ్లిన కృష్ణ టీ తాగుతూ కుప్ప కూలిపోయాడు. ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కృష్ణ భార్య కూడా అంతకుముందు మగబిడ్డను ప్రసవిస్తూ మరణించింది. ట్రంప్ రెండోసారి గెలవడంతో కృష్ణ బతికి ఉంటే ఎంతో సంతోషించేవాడని గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు.


## ఏపీలో కరెంట్ చార్జీలను పెంచే ప్రసక్తే లేదు

(1వపేజీ తరువాయి)చంద్రబాబు తెలిపారు . వైఎస్ఆర్‌సీపీ హయాంలో అంతా మోసమే జరిగింది. తనను అవమానించడమే కాకుండా తన భార్యను కూడా అవమానించారు. తన భార్య వల్ల తాను కన్నీళ్లు పెట్టిన పరిస్థితి ఏర్పడిందని సీఎం చంద్రబాబు తెలిపారు.
మరోవైపు క్రీడా పాలసీని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఆయన ఫోటోకు అమృత్‌సర్‌లో క్రీడాకారులు క్షీరాభిషేకం చేశారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల సందర్భంగా గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయంలో క్రీడాకారులు ఈ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు రాకతో క్రీడలకు మళ్లీ జోష్ వచ్చిందని, ఇతర రాష్ట్రాలు సైతం ఏపీ తరహాలో ప్రోత్సాహకాలు అందించాలని జె.బాబులాల్ నాయక్ కోరారు. ఈ కార్యక్ర మంలో ఏపీ, తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిందితుడితో బిర్యాని తిన్నందుకు

(1వపేజీ తరువాయి)రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్.ప్రస్తుతం ఆయనకు చుక్కలు కనిపిస్తున్నాయి.50 లక్షలు బ్లాక్ మెయిల్ చేసిన కేసులు ఇప్పటికే ఆయన అరెస్టయ్యారు. రిమాండ్ లో ఉన్నారు. ఇదే అదునుగా ఆయనపై మరికొన్ని కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయనను తాజాగా కోర్టులో హాజరుపరచి పోలీసులు రిమాండ్కు తరలించే క్రమంలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పోలీసులపై వేటుపడడానికి కారణం అయ్యింది. వైసీపీతో సన్నిహిత సంబంధాలు ఉన్న బోరుగడ్డ అనిల్ కుమార్ పై ఇప్పటికే 17 కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. తాజాగా మంగళగిరి కోర్టులో ఆయనను హాజరు పరిచారు. కోర్టు రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే మార్గ మధ్యలో గన్నవరంలో ఓ రెస్టారెంట్ వద్ద భోజనం కోసం ఆగారు. గన్నవరంలోని క్రాస్ రోడ్స్ రెస్టారెంట్ లో అనిల్ కు పోలీసులు రాజమర్యాదలు చేశారు. ఆయనతో కలిసి ఏడుగురు పోలీసులు బిరియాని తిన్నారు. అదే సమయంలో సెల్ ఫోన్ లో ఈ వీడియో తీస్తున్న పలువురు టిడిపి కార్యకర్తల ఫోన్లు లాక్కుని.. ఆ వీడియోను డిలీట్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై టిడిపి నేతలు హైకమాండ్ కు ఈ విషయం తీసుకెళ్లారు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఏడుగురు పోలీసులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వీరంతా ఇప్పుడు లబోదిబోమంటున్నారు.
ఇటీవల పోలీస్ శాఖ పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలోనే ఆరోపణలు వచ్చిన వెంటనే కఠిన చర్యలకు దిగుతున్నారు ఉన్నతాధికారులు. అయితే సాధారణంగా రిమాండ్ ఖైదీకి కోరిన భోజనం పెట్టాలన్న నిబంధన ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు పోలీసులు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ శుక్రవారం 8 । నవంబర్ । 2024



## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి.. సస్పెండ్‌కు గురైన కాంగ్రెస్ నేత

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఓ నేతను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. రాజస్థాన్ లో ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలకు ఈనెల 13న ఉప ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో డిమోలి-ఉనియారా అసెంబ్లీ స్థానం నుంచి నరేష్ మీనాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించింది. అక్కడ కేసీ మీనాను బరిలోకి దింపింది. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నరేష్ మీనా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన హస్తం పార్టీ నరేష్ మీనాపై



సస్పెండ్ వేటు వేసింది

కాగా, రాజస్థాన్‌లోని ఖాళీగా ఉన్న మొత్తం 7 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఝుంఝును, దౌసా, డియోలి-ఉనియారా, ఖిన్వ్‌సర్, చోరాసి, సాలంబెర్, రామ్‌గఢ్ స్థానాలకు ఈనెల 13న ఎన్నికలు నిర్వహించనుంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. రాజస్థాన్‌తోపాటు దేశంలో ఖాళీగా ఉన్న మరికొన్ని అసెంబ్లీ స్థానాలకు కూడా నవంబర్ 13న ఎన్నికలు జరగనున్నాయి.

## కొడుకుతో కలిసి.. తల్లి, సోదరిని హత్య చేసిన వ్యక్తి



**భువనేశ్వర్:నవభూమి:** ఆస్తి కోసం ఒక వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. కొడుకుతో కలిసి వృద్ధురాలైన తల్లి, సోదరిని హత్య చేశాడు. అగ్నిప్రమాదంలో వారు చనిపోయినట్లు నమ్మించేందుకు ప్రయత్నించాడు. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయం తెలియడంతో నిందితులు అరెస్ట్ అయ్యారు. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 5న రాత్రి వేళ హటాపాడా ప్రాంతంలోని బిల్డింగ్ మొదటి అంతస్తులో మంటలు, పొగలు రావడాన్ని స్థానికులు గమనించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అక్కడ నివసిస్తున్న 90 ఏళ్ల స్నేహలత దీక్షిత్, ఆమె కుమార్తె అయిన 62 ఏళ్ల సాయిరేంద్రి దీక్షిత్ కాలిన మృతదేహాలను గుర్తించారు. అసహజ మరణంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, ఆస్తి తగాదాల నేపథ్యంలో పక్కా ప్లాన్‌తో ఇద్దరు మహిళల హత్య జరిగినట్లు పోలీసులు తెలుసుకున్నారు. స్నేహలత దీక్షిత్ కుమారుడు జగన్నాథ్ తన కుమారుడు సంకేత్‌తో కలిసి తల్లి, సోదరి గొంతునొక్కి హత్య చేశారని పోలీస్ అధికారి తెలిపారు. ఆ తర్వాత వారి మృతదేహాలకు నిప్పుపెట్టి అగ్నిప్రమాదంలో చనిపోయినట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించారని చెప్పారు. స్నేహలత చిన్న కూతురు ఇంద్రాణి ఫిర్యాదు ఆధారంగా హతురాలి కొడుకు, మనవడ్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## మరణశిక్షపై ఏఐ లాయర్‌కు ప్రశ్న వేసిన సీజేఐ చంద్రచూడ్..



**న్యూఢిల్లీ-నవభూమి:** చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఢిల్లీలో నేషనల్ జుడిషియల్ మ్యూజియంను ప్రారంభిం చారు. ఆ సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన లాయర్‌కు ఓ ప్రశ్న వేశారు. ఏఐ లాయర్‌ను ఆయన తన ప్రశ్నతో పరీక్షించారు. భారత్‌లో మరణశిక్ష రాజ్యాంబద్ధమేనా అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కృత్రిమ మేధకు చెందిన లాయర్ సమాధానం ఇచ్చారు. అడ్వకేట్ టై కట్టుకుని, కంటి అద్దాలు ధరించిన ఆ ఏఐ లాయర్ మాట్లాడుతూ.. అవును, మరణశిక్ష భారత్‌లో రాజ్యాంగబద్ధమే అని పేర్కొన్నారు. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఆ శిక్షను ఖరారు చేస్తారని, చాలా హేయమైన నేరాలకు సుప్రీంకోర్టు ఆ శిక్ష వేస్తుందన్నారు. ఏఐ లాయర్ ఇచ్చిన సమాధానంతో సీజే చంద్రచూడ్ ఆశ్చర్యపోయారు. స్మైల్ ఇస్తూ ఆయన అక్కడ నుంచి కదిలారు. సోమవారం నుంచి కొత్త సీజేగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ.. రూ.78 లక్షల విలువైన బంగారు గొలుసులు దొంగిలించిన వ్యక్తి



**పంచమహల్-నవభూమి:** పురాతన ఆలయంలో చోరీ జరిగింది. అమ్మవారికి చెందిన రూ.78 లక్షల విలువైన బంగారు నగలను ఒక వ్యక్తి దొంగిలించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని పంచమహల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 28న పావగఢ్ కొండలపై ఉన్న పురాతన మహాకాళి దేవి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయం గర్భగుడిలోకి ప్రవేశించిన దొంగ రూ. 78 లక్షల విలువైన ఆరు బంగారు హారాలు, బంగారు పూతపూసిన రెండు వస్తువులు అపహరించాడు.

కాగా, ఆలయ సిబ్బంది నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ చోరీపై స్పందించారు. గుడితో పాటు పరిసర ప్రాంతాల్లోని 150కుపైగా సీసీటీవీల ఫుటేజ్‌ను పరిశీలించారు. దొంగతనం ముందు రోజు ఒక వ్యక్తి బైక్‌పై అనుమానాస్పదంగా ఆలయం వద్ద సంచరించడాన్ని గమనించారు. సూరత్‌కు చెందిన విదుర్‌భాయ్ వాసవగా గుర్తించారు. అక్కడికి వెళ్లిన పోలీసులు ఇంటి నుంచి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. చోరీ చేసిన ఆలయ ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఆలయం హాల్‌లోని వెంటిలేటర్ నుంచి గర్భగుడిలోకి ప్రవేశించి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

## బెంగళూరులో మెరిసిన బ్రిటన్ మాజీ ప్రధాని.. భార్యతో కలిసి కాఫీషాప్‌లో సందడి

**బెంగుళూరు-నవభూమి:** రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది.

## మస్క్‌కు ‘ట్రంప్ కార్డ్’... సంపద ఎన్ని లక్షల కోట్లు పెరిగిందో తెలుసా?




**న్యూఢిల్లీ-నవభూమి:** తాజాగా ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ లకు ఏమాత్రం తగ్గకుండా మారుమోగిన పేరు.. ఎలాన్ మస్క్ అని చెప్పినా అతిశయోక్తి కాదు. ట్రంప్ ప్రెసిడెంట్ అయ్యేవరకూ ఆయన వెనకే ఉంటానంటూ ప్రకటించి మరీ చివరి వరకూ తన ప్రయత్నాన్ని కొనసాగించారు స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్.ట్రంప్ కోసం ప్రచారం చేయడంతో పాటు ఓటర్లను ఆకర్షించే క్రమంలో వారం వారం లాటరీలంటూ భారీ నగదు ఖర్చు చేశారు. ట్రంప్ ప్రచార కార్యక్రమాలకు మస్క్ కొన్ని వందల కోట్లు ఖర్చు చేశారని చెబుతున్నారు. ఇక ఎక్స్ లో ట్రంప్ ప్రచారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన మస్క్... డెమొక్రాట్ల ప్రచారాన్ని ఎక్స్ లో అడ్డుకోవడంలో వ్యూహాత్మకంగా ముందుకు కదిలినట్లు చెబుతారు.మరోపక్క తన గెలుపు సంబరాల్లో భాగంగా మస్క్ ను తలచుకుని, ప్రశంసల జల్లులు కురిపించారు ట్రంప్. ఇందులో భాగంగా... ఒక స్టార్ ఉంది.. అతను ఓ మేధావి.. అతను అద్భుతమైన వ్యక్తి.. తన సంస్థ స్పేస్ ఎక్స్ ప్రయత్నాలతో అమెరికా అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో అతని కృషి అభినందనీయం.. ఆయన మేలు మరిచిపోలేను అంటూ కామెంట్ చేశారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయంతో ఎలాన్ మస్క్ ఫుల్ జోష్ లో ఉన్నారు. ఈ సందర్భంగా నింగిలోని దూసుకెళ్తున్న రాకెట్ ఫోటో షేర్ చేసిన ఆయన... “భవిష్యత్తు అద్భుతంగా ఉంటుంది” అంటూ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఆ సంగతులు అలా ఉంటే... డొనాల్డ్ ట్రంప్ గెలుపు వేళ మస్క్ సంపద భారీగా పెరిగింది. అవును... అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయ సాధించిన వేళ.. ఎలాన్ మస్క్ సంపద భారీగా పెరిగింది. ఇందులో భాగంగా... 26.5 బిలియన్ డాలర్లు (సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు) మేర పెరిగిందని అంటున్నారు. దీంతో... ప్రపంచ కుబేరుల జాబితాలో ఫస్ట్ ప్లేస్ లో ఉన్న మస్క్ నికర సంపద 290 బిలియన్ డాలర్లకు చేరింది.ఈ మేరకు బ్లూమ్ బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తాజాగా వెల్లడించింది. ట్రంప్ గెలుపు ఫలితం మస్క్ సంస్థల షేర్లపై సానుకూల ప్రభావాన్ని చూపడం భారీగా లాభించిందని చెబుతున్నారు. ఇదే సమయంలో... అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సంపద కూడా 7.14 బిలియన్ డాలర్లు (సుమారు రూ.60 వేల కోట్లు) పెరిగిందని అంటున్నారు.

## కేంద్రం కీలక నిర్ణయం.. పంట వ్యర్థాలు తగలబెట్టే రైతులకు రెట్టింపు జరిమానా



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత కొన్ని రోజులుగా ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవల్స్ రాజధాని ప్రాంతంలో 400కుపైనే నమోదవుతోంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెడుతుండటంతో రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు రెట్టింపు జరిమానా విధించేలా నిబంధనలను సవరించింది. రూ.30 వేల వరకూ జరిమానాను పెంచింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు రూ.5 వేల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి రూ.10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రూ.30 వేలు జరిమానా విధించనున్నారు.కాగా, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముంద్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో

## సీఐఏ చీఫ్‌గా ఇండియన్‌కు ఛాన్స్.. ఎవరీ కశ్యప్ పటేల్?



**న్యూయార్క్-నవభూమి:** సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చీఫ్‌గా కశ్యప్ పటేల్‌కు అవకాశం దక్కనున్నది. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారతీయ సంతతికి వ్యక్తికి ఆ కీలక పదవిని అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ కోసం ఏపని అయినా చేసేందుకు కశ్యప్ సిద్ధంగా ఉన్నారు. అయితే కశ్యప్ పటేల్‌కు గుజరాతీ మూలాలు ఉన్నాయి. ఈస్ట్ ఆఫ్రికాలో ఆయన పేరెంట్స్ పెరిగారు. 1970 దశకంలో ఆయన తండ్రి ఉగాండా నుంచి వలస వచ్చారు.

1980లో న్యూయార్క్ గార్డెన్ సిటీలో ఆయన జన్మించారు. హిందువుగా ఆయన పెరిగారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. రిచ్‌మండ్ యూనివర్సిటీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో లా డిగ్రీ చదివారు. యూకేలోని యూనివర్సిటీ కాలేజీ లండన్ ఫాకల్టీ ఆఫ్ లాస్ నుంచి ఇంటర్నేషనల్ లా సర్టిఫికేట్ పొందారు. రక్షణశాఖ మాజీ కార్యదర్శి క్రిస్టోఫర్ మిల్లర్ వద్ద పనిచేశారు. నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్‌లో కౌంటర్ టెర్రరిజం సీనియర్ డైరెక్టర్‌గా చేశారు. గతంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ సమయంలో.. ఐసిస్, ఆల్‌ఖయిదా కీలక నేతల హత్యలకు మిషన్ నడిపించారు. హౌజ్ కమిటీకి చెందిన ఇంటెలిజెన్స్‌కు నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్‌గా చేశారు. 2016 ఎన్నికల్లో రష్యా ప్రమేయంపై విచారణాధికారిగా చేశారు. లాయర్‌గా అనేక కేసుల్ని వాదించారు. హత్యలు, నార్కో ట్రాఫికింగ్, ఆర్థిక నేరాల గురించి ఫెడరల్ కోర్టుల్లో వాదించారు.2019లో ట్రంప్ టీంలో కశ్యప్ పటేల్ చేరినట్లు ఓ రిపోర్టు ద్వారా తేలింది. గత పాలన సమయంలో సీఏఐ డిప్యూటీ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్‌ను నియమించాలని ట్రంప్ ప్లాన్ వేసినట్లు తెలిసింది.

### ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం..

## ప్రజలు తీవ్ర ఇబ్బందులు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. గురువారం ఉదయం ఢిల్లీ %-% ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత చాలా పేలవమైన స్థాయిలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఢిల్లీలో గాలి నాణ్యత 367గా నమోదైంది. ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, అశోక్ విహార్, బావన, ముంద్కల్, రోహిని, సోనియా విహార్, వివేక్ విహార్, వాజీపూర్.. ఈ తొమ్మిది ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రమైన కేటగిరీలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తోంది.

## జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో గందరగోళం.. అధికార, ప్రతిక్షాల మధ్య వాగ్వాదం..




శ్రీనగర్: జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ఇవాళ తీవ్ర గందరగోళం నెలకొన్నది. ఆర్టికల్ 370 బ్యానర్‌ను అసెంబ్లీలో ప్రదర్శించడం పట్ల బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇంజినీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇతెహద్ పార్టీ ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ షేక్.. అసెంబ్లీలో ఆర్టికల్ 370 బ్యానర్‌ను ప్రదర్శించాడు. అయితే ఆ బ్యానర్‌ను ప్రదర్శించడం పట్ల ప్రతిపక్ష నేత సునిల్ శర్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఇరు వర్గాల ఎమ్మెల్యేలు ఒకర్ని ఒకరు తోసుకున్నారు. దీంతో అసెంబ్లీని వాయిదా వేశారు. అధికార, విపక్ష సభ్యులు తీవ్ర స్థాయిలో దూషణలు చేసుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### పాముకాటుకు గోలీ!

### 5 గంటల వరకు పెరిగిన ‘గోల్డెన్ అవర్’



**న్యూఢిల్లీ-నవభూమి::** మనదేశంలో పాము కాటుకు గురై ఏటా వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఒకటి.. రెండు గంటల్లోగా (గోల్డెన్ అవర్) పేషెంట్‌కు యాంటీ వీనమ్ (స్నేక్ బైట్ సెరా) ఇంజెక్షన్ ఇవ్వకపోతే ప్రాణాలు దక్కటం అనుమానమే.చాలా మంది దవాఖానకు వెళ్లే మార్గంలోనే ప్రాణాలు విడిచిపెడతారు. దీనికి పరిష్కారంగా గోల్డెన్ అవర్‌ను పెంచే క్రమంలో సైంటిస్టులు గోలీని తీసుకొస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ట్రయల్స్‌లో మంచి ఫలితాలు వెలువడ్డాయి.మందు బిళ్ల తీసుకున్న కేసుల్లో గోల్డెన్ అవర్ 5 గంటల వరకు పెరిగిందని తాజా ప్రయోగాల్లో తేలింది. కోల్‌కతాలోని రెండు ప్రభుత్వ దవాఖానాల్లో ట్రయల్స్ చేపట్టగా సానుకూల ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ‘గోల్డెన్ అవర్’ సమయం మరో గంట పెరుగుతున్నదని, ట్రయల్స్‌లో పాముకాటు బాధితులంతా ప్రాణాలతో బయటపడ్డారని వైద్యులు చెప్పారు.

## హెచ్చరిక.. చీర బిగువుగా కడితే క్యాన్సర్ ముప్పు !



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ వస్త్రధారణలో చీరది ప్రత్యేక స్థానం. దేశంలో ఎక్కువ మంది మహిళలు చీరలే కట్టుకుంటారు. అయితే, చీర కట్టుకోవడాన్ని ఇష్టపడే మహిళలకు వైద్యులు కీలక హెచ్చరిక చేశారు. చీర బిగువుగా కట్టుకోవడం వల్ల చర్మ క్యాన్సర్ ముప్పు ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రలోని వార్ధలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ, బీహార్‌లోని మధుబని కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు ఇటీవల ఇద్దరు మహిళలు పార్శ్వంపై నొప్పితో వచ్చారు. వీరిని పరీక్షించిన వైద్యులు ఇద్దరికీ మార్జోలిన్ అల్సర్ అనే చర్మ క్యాన్సర్ ఉన్నట్టు గుర్తించారు. వీరిద్దరూ రోజూ చీర కట్టుకుంటారని, చీర లోపల పెట్టికోట్‌ను నడుముకు బిగువుగా కట్టుకోవడం వల్లే చర్మ క్యాన్సర్ బారిన పడ్డారని వైద్యులు గుర్తించారు. నడుముకు బిగువుగా చీర లేదా పెట్టికోట్ కట్టడం వల్ల తీవ్రమైన ఒత్తిడి కలిగి అల్సర్ ఏర్పడుతుందని, ఇది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. మహిళలు పెట్టికోట్, చీరను వదులుగా ధరించాలని సూచించారు.

## డైరెక్ట్ టు డివైజ్‌తో సిమ్ లేకుండానే కాల్స్, మెసేజ్‌లు.. బీఎస్ఎన్ఎల్ వినూత్న సేవలు!

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని టెలికం రంగంలో బీఎస్ఎన్ఎల్ వినూత్న సేవను ప్రారంభించనుంది. ‘డైరెక్ట్ టూ డివైజ్(డీ2డీ)’ సాంకేతికతను పరీక్షిస్తున్న ఈ సంస్థ త్వరలోనే అందుబాటులోకి తీసుకురానుంది. దీని ద్వారా సిమ్ కార్డుల అవసరం లేకుండా, మొబైల్ నెట్‌వర్క్ లేకపోయినా కాల్స్, మెసేజ్‌లు చేసుకోవచ్చు.

అమెరికాకు చెందిన కమ్యూనికేషన్స్ కంపెనీ వయాశాట్‌తో కలిసి బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త సేవను అభివృద్ధి చేసింది. ఇటీవల ముగిసిన ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో కొత్త లోగోను ఆవిష్కరించడంతో పాటు ఏడు కొత్త సేవలు అందుబాటులోకి తెస్తున్నట్టు బీఎస్ఎన్ఎల్ ప్రకటించింది. ఇందులో ‘డైరెక్ట్ టూ డివైజ్’ సాంకేతికత ప్రధానమైనది. నాన్-టెర్రెస్ట్రియల్ నెట్‌వర్క్(ఎన్‌టీఎన్) కనెక్టివిటీతో ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్లను ఉపయోగించి ఈ టెక్నాలజీని పరీక్షిస్తున్నది. ఉపగ్రహం, ప్రాంతీయ మొబైల్ నెట్‌వర్క్‌లను అనుసంధానం చేయడం ద్వారా ఈ సాంకేతికత పని చేస్తుంది. దీని కోసం అంతరిక్షంలోని ఉపగ్రహాలు మొబైల్ టవర్లలా ఉపయోగపడతాయి.

నెట్‌వర్క్ లేకపోయినా..

డీ2డీ ద్వారా సెల్యులార్, వైఫై నెట్‌వర్క్ లేని కొండకోనలు, సముద్రాలు, మారుమూల ప్రదేశాల నుంచి, విపత్తులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఫోన్‌లు చేసేందుకు, మెసేజ్‌లు పంపేందుకు, యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలవుతుంది.

## చెవిటి దోమలతో డెంగ్యూకు చెక్.. వ్యాధుల నిరోధానికి వినూత్న విధానం



**న్యూఢిల్లీ-నవభూమి:** దోమల వల్ల వ్యాపించే వ్యాధుల నిరోధానికి శాస్త్రవేత్తలు వినూత్న విధానాన్ని కనుగొన్నారు. మగ దోమలకు చెముడు తెప్పిస్తే, డెంగ్యూ, యెల్లో ఫీవర్, జికాల వ్యాప్తిని నిరోధించవచ్చునని చెప్తున్నారు. ఆడ, మగ దోమలు ఎగిరేటపుడు తమ రెక్కలతో చప్పుడు చేస్తాయి.రెక్కల చప్పుడుకు మగ దోమలు ఆకర్షితులై, ఎగిరేటపుడే ఆడ దోమలతో జత కలుస్తాయి. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మగ దోమల వినికిడి శక్తిని పోగొట్టే విధంగా జెనెటిక్ ఎా తో వే న ం మార్చారు. మూడు రోజులపాటు ఈ మగ దోమలను ఆడ దోమలతో కలిపి ఒకే చోట ఉంచినప్పటికీ, అవి జత కలవలేదని గుర్తించారు. ఆడ దోమలు వ్యాధులను వ్యాప్తి చేస్తాయని, వీటికి పిల్లలు పుట్టకుండా చేయడం వల్ల వ్యాధుల వ్యాప్తిని నిరోధించవచ్చునని గుర్తించారు.

## ఈ చట్టాలతో ప్రజలకు న్యాయం చేరువవుతుందా?

బ్రిటిష్ వారు నిష్క్రమించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన ఊరు హెడ్ కానిస్టేబుల్ మారతాడా అన్న అనుమానం కన్యాశుల్కం నాటకంలో ఒక జట్కాబండి వాడు వ్యక్తం చేశాడు. దేశంలో ఎవరు అధికారంలోకి వచ్చినా వ్యవస్థల స్వభావం మారదనే చారిత్రక సత్యం ఈ వాక్యాల్లో ప్రస్ఫుటమయింది. న్యాయవ్యవస్థ పలుకుబడి గల వారికి అనుకూలంగా మారడం, సాక్ష్యాలను తారుమారు చేయడం గురించి వందేళ్ల క్రితమే గురజాడ తన కన్యాశుల్కం నాటకంలో చెప్పారు. సమాజంలో శక్తిమంతులే చివరకు గెలుపు సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు. కన్యాశుల్కం రాయడానికి ముందే 1825లో మెకాలే తొలి భారతీయ శిక్షా స్మృతిని రూపొందించారు. 1872లో జేమ్స్ స్టీఫెన్ భారతీయ సాక్ష్యాధార చట్టాన్ని లిఖించారు. రాజ్యాంగాన్ని లిఖించుకున్న ఏడు దశాబ్దాల తర్వాత స్వతంత్ర భారతంలో తొలిసారి మనం రూపొందించుకున్న కొత్త నేర చట్టాలు ఎంత వరకు ఆధునిక నాగరిక సమాజానికి, ప్రజాస్వామ్య ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నాయన్న విషయంపై ఇప్పుడు సర్వత్రా చర్చలు జరుగుతున్నాయి.జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన ఈ నేర చట్టాల ప్రధాన లక్ష్యం పారదర్శకత, జవాబుదారీ విధానం, సమర్థత, ఆధునీకీకరణను ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలకు న్యాయాన్ని చేరువగా చేర్చడమే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ప్రజలను శిక్షించడానికి తాము ప్రాధాన్యతనీయడం లేదని, వారికి న్యాయం అందించడమే తమ ప్రాధాన్యత అని ఆయన అన్నారు. అయితే ఈ చట్టాల ఉద్దేశాలు మాత్రం వలసవాద మనోభావాలనే ప్రతిఫలిస్తున్నాయని, చాల చోట్ల భాషను మార్చారు కాని సారాన్ని మార్చలేదని అనేకమంది న్యాయ, రాజ్యాంగ నిపుణుల నుంచి వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.స్వాతంత్ర్య పూర్వం మహాత్మాగాంధీ, లోకమాన్య తిలక్ వంటి స్వాతంత్ర్య సమర యోధుల్ని ఐపీసీలోని సెక్షన్ 124 ఏ ప్రకారం రాజద్రోహ నేరం క్రింద అరెస్టు చేసి నిర్బంధించారు. 'నేటి కాలానికి అనుగుణంగా లేని అలాంటి వలస వాద చట్టాలు మనకు అవసరమా?' అని రెండేళ్ల క్రితం అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ ప్రశ్నించడమే కాదు, సెక్షన్ 124ఏ అమలును నిలిపివేస్తూ చరిత్రాత్మక తీర్పును వెలువరించారు. అప్పటి నుంచీ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఈ సెక్షన్‌ను అమలు చేయడం ఆగిపోయింది. జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన భారతీయ న్యాయసంహితలో సెక్షన్ 124ఏను అయితే తొలగించారు కాని దాని స్థానంలో సెక్షన్ 152ను ప్రవేశపెట్టారని, ఈ సెక్షన్‌లో గతంలోని రాజద్రోహ క్లాజు కంటే ఎక్కువ కఠినమైన, ప్రమాదకరమైన నిబంధనలున్నాయని, పైగా శిక్షను మూడేళ్లనుంచి ఏడేళ్లకు పెంచారని పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) తెలిపింది.కొత్త నేరచట్టాల్లో వలసవాదం కాలం నాటి కంటే ఎక్కువ క్రూరమైన, ప్రజా వ్యతిరేకమైన నిబంధనలను చేర్చారని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇవాళ రాజద్రోహం అన్న పదానికి అర్థం లేకపోయినా దేశ ద్రోహాన్ని మాత్రం తీవ్రంగా పట్టించుకోవాలని, దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమికతకు ఎవరు నష్టం కలిగించినా చర్యలు తీసుకోవాల్సిందేనని కేంద్రం వాదించవచ్చు కాని సెక్షన్ 124ఏను దుర్వినియోగపరిచినట్లే, సెక్షన్ 152ను కూడా దుర్వినియోగపరచరన్న హామీ ఎవరు ఇవ్వగలరు? గతంలో ముఖ్యమంత్రి ఇంటి ముందు హనుమాన్ చాలీసాను పఠించడాన్ని కూడా రాజద్రోహం క్రింద పరిగణించినట్లు ప్రజలు వ్యక్తం చేసే ఏ నిరసనను అయినా దేశ ద్రోహం క్రింద పరిగణించరన్న గ్యారంటీ ఉన్నదా? 'దేశ భద్రతా ప్రయోజనాలు, సమగ్రత గురించి మాత్రమే కాదు, ప్రజల పౌర హక్కుల గురించి కూడా న్యాయస్థానానికి అవగాహన ఉన్నది. ఈ రెండింటి మధ్యా సమతుల్యం పాటించడం అవసరం. అది చాలా క్లిష్టమైన పని' అని జస్టిస్ రమణ తన తీర్పులో కొన్ని ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. ఈ సమతుల్యం పాటించగలిగిన పరిపక్వత మన వ్యవస్థలకు ఉన్నదా అన్నదే చర్చనీయాంశం.కొత్త నేర చట్టాల్లో రాజద్రోహం తన పేరును, సెక్షన్‌ను మార్చుకుని ప్రవేశించడం, ఊపా, మోకా వంటి ఉగ్రవాద చట్టాలు వేరుగా కాకుండా తొలిసారి ఐపీసీలో భాగం కావడం, ఎన్‌కౌంటర్ మరణాలను, కస్టడీ మరణాలను నిర్వచించకపోవడం, పోలీసులకు జవాబుదారీ విధానం, బాధ్యతను నిర్ణయించకుండా, వారు అధికార దుర్వినియోగానికి విచ్చలవిడిగా పాల్గొనేందుకు మరింత వీలు కల్పించడం, సెక్షన్ 187 క్రింద పోలీసు కస్టడీ రిమాండ్ కాలాన్ని 15 రోజుల నుంచి 90రోజుల వరకు పెంచే అవకాశం ఉండడం విమర్శలకు తావిస్తున్నాయి. సెక్షన్ 113 క్రింద టెర్రరిస్టు చట్టం పోలీసులకు ఊపా కంటే విచ్చలవిడి అధికారాలను కల్పిస్తోందని న్యాయనిపుణులు అంటున్నారు. జస్టిస్ మాలిమత్ నుంచి మాజీ హోం సెక్రటరీ పద్మనాభయ్య వరకు ఎందరో సూచించిన పోలీసు సంస్కరణలను కొత్త నేర చట్టాల విషయంలో పరిగణనలోకి తీసుకున్నట్లు దాఖలాలు లేవు. ఊపా క్రింద అనేకమంది మేధావులు, విద్యార్థులు, ఆదివాసీలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారందర్నీ ఏళ్లతరబడి విచారణ లేకుండా జైలులో బంధించడం, చివరకు 3శాతం మందికి కూడా శిక్ష పడకపోవడం గురించి మానవ హక్కుల సంఘాలు అనేక సందర్భాల్లో ప్రస్తావించాయి. కొత్త నేరాల చట్టాల్లో కూడా నిర్విచక్షణగా అరెస్టులు చేయకుండా పోలీసు అధికారులపై ఆంక్షలు విధించే నిబంధనలు ఏమీ లేవు. ఒక ఖైదీ జైలు శిక్షను తగ్గించాలంటే కేంద్ర ప్రభుత్వ ఆమోదం ఉండాల్సిందేనన్న సెక్షన్ చేర్చడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కనిపిస్తోంది. విద్వేష నేరాలు, మూక ఊచకోత అన్న పదాలకు ఈ చట్టాల్లో తావివ్వకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది. 'బెయిల్ అనేది నిబంధన కావాలి, జెయిల్ అనేది మినహాయింపు కావాలి, నేరం రుజువుకానంతవరకూ ఎవరైనా అమాయకుడే' అన్న కనీస మౌలిక సూత్రాలకు కొత్త నేర చట్టాలు కూడా తిలోదకలిచ్చాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.అయినప్పటికీ కొత్త నేర చట్టాల్లో చెప్పుకోదగ్గ మార్పులు లేకపోలేదు. మహిళలు, పిల్లల సంరక్షణకు సంబంధించి ఎన్నో చర్యల్ని చేపట్టారు. చిన్న చిన్న నేరాలు చేసిన వారితో జైళ్లను నింపకుండా కమ్యూనిటీ సేవను ఒక శిక్షగా చేర్చారు. శాస్త్ర సాంకేతిక రంగాలకు నేర విచారణలో కీలక పాత్రను పోషించారు. డిజిటల్, ఎలెక్ట్రానిక్ సాక్ష్యాలకు ప్రాధాన్యత కల్పించారు. ఫోరెన్సిక్ సైన్స్‌కు ప్రాధాన్యత నిచ్చారు. ఖైదీల పరివర్తన, పునరావాసానికి వీలు కల్పించారు. సాక్షులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. కాని వీటన్నింటినీ ఎలా చేయాలో మాత్రం వివరించలేదు. పోలీసు కస్టడీలో హింసించకుండా టెక్నాలజీ ద్వారా నేర విచారణ జరిపించాలంటే పోలీసులకు శిక్షణ అవసరం. వారికే కాదు, న్యాయవాదులకూ, ప్రాసిక్యూటర్లకూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలో శిక్షణ నీయాల్సిన అవసరం ఉన్నది.

### ట్రంప్ విజయం కంటే యుఎస్ ఎన్నికల ఫలితాలు

# డెమోక్రాట్లకు అవమానకరమైన వైఫల్యం!




47వ అధ్యక్షుడిగా అమెరికా ఎన్నికలలో నేరారోపణలు ఎదుర్కొంటున్న తీవ్రవాద, ఇస్లామోఫోబిక్ నయాఫాసిస్ట్ ట్రంప్ విజయం సమకాలీన రాజకీయాల్లో ఒక ప్రతిచర్య సందర్భాన్ని సూచిస్తుంది. ట్రంప్ విజయం కంటే, ఎన్నికల ఫలితాలు సైద్ధాంతికంగా దివాళా తీసిన డెమొక్రాటిక్ పార్టీ యొక్క అవమానకరమైన వైఫల్యం గా భావించవచ్చు.ఇది నయా ఫాసిజాన్ని ప్రతిఘటించడం లేదా అమెరికా (యుఎస్) అంతర్గత ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడంలో అసమర్థమైనది. సహజంగానే, పాలస్తీనాలో జియోనిస్ట్ యుద్ధ నేరాలు మారణహోమానికి మద్దతు ఇవ్వడంలో బైడెన్ హారిస్‌తో సహా డెమొక్రాట్‌లు రిపబ్లికన్‌లతో పోటీ పడ్డారు. బైడన్ పాలనపై మెజారిటీ అమెరికన్ల అసంతృప్తిని మళ్లించడానికి దీనిని తరచుగా ఒక ముసుగుగా (కవర్)గా ఉపయోగిస్తున్నారు.

అతిపెద్ద అమెరికా (యు ఎస్) కార్పొరేట్ బిలియనీర్, ట్రంప్ కి అతి సన్నిహితుడైన మస్క్ నేతృత్వంలో ఎన్నికల ప్రచారం ద్వారా ట్రంప్ విజయం సాధించారు.దీని ఫలితంగా డాలర్ బిట్‌కాయిన్ రెండింటిలోనూ రికార్డు పెరుగుదల ఈక్విటీ మార్కెట్లు ఆకాశాన్ని తాకాయి. 1970ల చివరి నాటి రీగానోమిక్స్ లాగా, ట్రంప్‌ను ఆర్థిక విధానాల్లో ఒంటరివాదిగా రక్షణవాదిగా తరచుగా అంచనా వేసినప్పటికీ, దాని ప్రపంచ పరిణామాలతో రాబోయే రోజుల్లో అమెరికా (యు ఎస్) ఆర్థిక వ్యవస్థ యొక్క అతి మితవాద మలుపు(అల్ట్రా-రైట్ టర్న్)లో




ట్రంప్‌వాదం ఒక మైలురాయిగా మారనుంది. ప్రభావవంతమైన రాజకీయ ప్రత్యామ్నాయం లేనప్పుడు, ట్రంపుజంలో, కార్మికవర్గం వలసదారులు, హిస్పానిక్‌లు, ఆఫ్రికన్-అమెరికన్లు, ఆసియన్లు మొదలైన వారితో సహా అణగారిన వారందరి జీవన పరిస్థితులు రానున్న రోజుల్లో మరింత దిగజారనున్నాయి. అయితే కార్పొరేట్ శక్తులకు సూపర్-లాభాలు భయంకరమైన స్థాయికి చేరుకుంటాయి.

నిస్సందేహంగా, ట్రంప్ విజయం భారతదేశంతో సహా అన్ని రంగాల నయాఫాసిస్టులను ఉత్సాహపరుస్తుంది. ఇక్కడ హిందుత్వ ఫాసిస్టులు నయా ఫాసిస్ట్ ట్రంప్‌ను ఎక్కువగా అభినందిస్తున్నారు. రిపబ్లికన్-హిందూ కూటమి వంటి సంస్థలు ట్రంప్ ఎన్నికల ప్రచారంలో చురుకుగా ఉన్నాయి. దాని ఫలితాలు భారతదేశంలో కూడా దాని పరిణామాలను చూపుతాయి. అమెరికా (యూఎస్) సామ్రాజ్యవాద ప్రయోజనాలకు సంబంధించి అమెరికా( యూఎస్) విదేశాంగ విధానంలో నాటకీయ మార్పు తక్షణ సందర్భంగా లేనప్పటికీ, వచ్చే ఏడాది అధికారంలోకి వచ్చే ట్రంప్ యొక్క విధాన ప్రకటనలపై చాలా విషయాలు ఆధారపడి ఉంటాయి.

పి జె జేమ్స్.జనరల్ సెక్రటరీ
సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్
న్యూఢిల్లీ

తెలుగు స్వేచ్ఛానుసరణ:
మన్నవ హరిప్రసాద్, 82477 28296

# డోనాల్డ్ ట్రంప్ విజయంపై కూడా ఎన్నో వ్యాఖ్యానాలు



వాస్తవం ఒక్కటే! వ్యాఖ్యానాలు ఎన్నో! అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ విజయంపై కూడా ఎన్నో వ్యాఖ్యానాలు చేయవచ్చు. ఏ విషయంపైనా అన్ని వ్యాఖ్యానాలు ఒకే స్థాయిలో ఉండవు. మౌలిక వ్యాఖ్యానం అంటూ ఒకటి ఉంటుంది. ట్రంప్ విజయంపై కూడా అటువంటి మౌలిక వ్యాఖ్యానం నిస్సందేహంగా చేయవచ్చు! దీని కోసం ట్రంప్‌కు వచ్చిన ఓట్లో, ఆయనకు పట్టం కట్టిన రాష్ట్రాల జాబితానో చూడనక్కర్లేదు. 2016 నుంచి ట్రంప్‌ది ఒకటే బాట. ఆ బాటను బట్టే ట్రంప్ విజయంపై మౌలిక వ్యాఖ్యానం చేయవచ్చు. ఆ బాట స్వభావంపై ఇప్పటికే చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. అవి సృష్టించే విపరిణామాల గురించి చాలా వ్యాఖ్యానాలూ వెలువడ్డాయి. ఆ బాటను అనుసరించి ముమ్ముందు మరింత ఉధృతంగా రాజకీయాలు నడిస్తే ప్రజాస్వామ్యానికి, ప్రపంచానికి మంచే జరుగుతుం దని విశ్వసించలేం! అమెరికా ప్రయోజనాలనే అన్నింటా ముందు నిలబెడతామన్న ట్రంప్ నినాదాన్ని పైపైన చూస్తే అసహజంగా అనిపించదు. జాతీయవాద దృష్టితో ఆ నినాదం ఇచ్చారని సరిపెట్టుకునే పరిస్థితీ లేదు. లోతుగా చూస్తే పొంచి ఉండే ప్రమాదాలు కనపడతాయి.

ఏ నినాదం అందరికీ ఒకేలా అర్థాన్ని ఇవ్వదు. భిన్న వర్గాలు, దేశాల ప్రజలకు అది విభిన్నంగా అర్థం అవుతుంది. అసలు సిసలైన అమెరికన్లకు దేశంలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయనీ, అమెరికా ఉత్పత్తుల అమ్మకాలకు అన్నిచోట్ల అడ్డంకులు ఎదురవుతున్నాయన్నదే ట్రంప్ నినాదం సారాంశంగా భావించొచ్చు. ట్రంప్ పదేపదే చెబుతున్నట్లుగా.. అమెరికా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు కారణం నాలుగు దశాబ్దాలుగా ఆ దేశ పాలకులు అనుసరించిన విధానాలేనని ఇటీవల చరిత్రను చూస్తే ఎవరికైనా స్పష్టమవుతుంది. అందులోనూ రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష పగ్గాలు చేపట్టిన రోనాల్డ్‌రీగన్ 1980ల్లో మొదలుపెట్టిన ఆ విధానాలలోనే అమెరికా ఇప్పుడు ఎదుర్కొంటున్న పరిస్థితికి మూలాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక విధానాలను నయానా భయాన సరళీకరించి విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచేలా చేసింది అమెరికా విధానకర్తలే. చౌక శ్రమ, చౌక ముడిసరుకులు పుష్కలంగా లభ్యమయ్యే ప్రాంతాలకూ దేశాలకూ అమెరికా పరిశ్రమలు తరలిపోవటానికి ప్రోత్సాహకాలు ఇచ్చింది వారే. ఆసియా దేశాల పారిశ్రామిక ఉత్పత్తులపై ఆధారపడే విధంగా అమెరికా మార్కెట్‌ను మలిచింది వారే. ఫలితంగా పారిశ్రామిక రంగంలో ఉద్యోగాలు పోయాయి. ఒకనాటి పారిశ్రామిక ప్రాంతాలు మ్యూజియంలు గానో, నిర్జన ప్రదేశాలుగానో మారిపోయాయి. పోయిన ఉద్యోగాలకు సమానంగా కొత్త ఉద్యోగాలు రాని మాటా నిజమే. 1990ల నుంచి బాగా ఊపందుకున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక దశ దాటిన తర్వాత అవసరమైన స్థాయిలో అమెరికన్ యువతకు ఉద్యోగాలను సృష్టించలేదు. ఈ రంగంలో కూడా చౌకగా లభ్యమయ్యే ఆసియా నిపుణులే ఎక్కువగా లబ్ధి పొందారు. అలా లబ్ధి పొందేలా ఆ నిపుణులను రప్పించుకున్నదీ వారే! ఇటీవల వచ్చిన కృత్రిమ మేధో సాంకేతిక పరిజ్ఞానం వల్ల కూడా ఊడిపోయే ఉద్యోగాలతో పోల్చితే సృష్టి అయ్యే ఉద్యోగాల సంఖ్య తక్కువే. కోవిడ్ అనంతరం ఐటీ రంగంలో హేమాహేమీలు అనదగిన కంపెనీలు కూడా పోటీలు పడి ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఉన్నత ఉద్యోగాలను ప్రధానంగా ఆసియావాసులు, కిందిస్థాయి ఉద్యోగాలను హిస్పానిక్‌లు దక్కించుకోవటం అమెరికాలో సహజంగా జరిగిపోయింది. దీనికి ఎవరినైనా నిందించదలిస్తే మొదటగా వేలెత్తి చూపాల్సింది అమెరికా కార్పొరేట్ సంస్థలని, అక్కడి విధానకర్తలను తప్ప వేరే దేశాలని కాదు.ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రధానంగా మధ్యతరగతి శ్వేత జాతీయులను ఆకర్షించడమే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను మొదలుపెట్టారు. మొదటిదఫా అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేనాటికే ఆ దిశలో అడుగులు వేసి విజయం సాధించారు. శ్వేతజాతి మధ్యతరగతికి ఉద్యోగ అవకాశాలు దక్కకపోవటానికి విదేశాలే కారణమని దుమ్మెత్తిపోశారు. తన ఉత్పత్తులతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తిన చైనాతో మొదలుపెట్టిన రాజకీయయుద్ధంలో అవసరమనుకున్న చోట భారత్‌నీ లాగారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ విపరీతంగా దిగుమతి సుంకాలు విధిస్తోందని విరుచుకుపడ్డారు. తాజా ఎన్నికల్లో అయితే మంచి జీతాలుండే ఉద్యోగాలన్నిటినీ భారతీయులు కొట్టేస్తున్నారనీ ఆక్షేపించారు. వివిధ రంగాల్లో అమెరికా ఆధిపత్యం తగ్గటానికి, ఉద్యోగాల క్షీణతకు ఇతర దేశాల చర్యలే కారణమన్నట్లుగా ఆయన చేసిన ప్రచారానికి లక్ష్యం శ్వేత జాతీయులను ఆకర్షించడమే. అమెరికా జనాభాలో 60 శాతానికి కాస్త అటుఇటుగా ఉన్న శ్వేతజాతీయులను తనవైపు తిప్పుకోవటంలో మొదటిసారిలాగే రెండోసారి విజయం సాధించారు.


ఆయన తాజా విజయానికి మహా వ్యాఖ్యానంగా దీన్నే చెప్పుకోవాలి. అమెరికన్ అస్తిత్వానికి ముఖ్యంగా శ్వేతజాతీయుల ఆధిపత్యానికి ముప్పు ముంచుకొస్తుందనే ఒకరకమైన భయాన్ని, ఆందోళనను కలిగించటంలో ట్రంప్ సఫలీకృతమయ్యారు. అణగారిన వర్గాలే తమ అస్తిత్వాన్ని కాపాడుకోటానికి పోరాటాలు చేస్తాయన్న సూత్రీకరణ అన్ని సందర్భాల్లోనూ నిజం కాదు! ఆధిపత్య వర్గాలను ఆధారం చేసుకుని కూడా అస్తిత్వ రాజకీయాలను నడపొచ్చు అనటానికి పదేళ్ల నుంచి అమెరికాలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. ఏదో విధంగా జనాకర్షణే ప్రధానం అనుకుని రాజకీయాలు చేసే వారికి నిరంతరం వైరివర్గాలు కావాలి. ఆ వైరివర్గాల వల్లే సకల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పటం నిరంతరం జరగాలి. ఉద్యోగ భద్రతను, ఉద్యోగ కల్పనను తగినంత ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థ అభద్రతా సమాజాన్ని సృష్టిస్తుంది. 1990ల తర్వాత మరీ ముఖ్యంగా 2007%-%2008 ఆర్థిక సంక్షోభం తర్వాత అభద్రతా భావం అమెరికా ప్రజల జీవితాల్లోకీ చొచ్చుకు వెళ్లింది. అభద్రతాభావనలో వేగిపోయే వారి ముందు శత్రువులుగా కొన్ని దేశాలనూ, కొన్ని వర్గాలను ప్రవేశపెట్టటంలోనే జనాకర్షణ నేతల విజయం దాగివుందని చెబుతూ ప్రముఖ ఆర్థికవేత్త ప్రణబ్‌బర్ధన్ అభద్రతా ప్రపంచం పేరుతో ఒక పుస్తకాన్నే రాశారు. అన్ని చోట్లా వ్యాపిస్తున్న అభద్రతా సమాజం ప్రజాస్వామ్యంలో ఉదాత్త సంప్రదాయాలను పలచనచేసి ఉన్మత్త, నిర్హేతుక నినాదప్రాయులైన నాయకులను ఎలా సృష్టిస్తోందో కూడా ప్రణబ్ బర్ధన్ విశ్లేషించారు.అమెరికా రాజకీయాల్లో ట్రంప్ నిర్వహిస్తోన్న పాత్రను ప్రణబ్ బర్ధన్ కోణం నుంచి చూస్తే రానున్న కాలంలో ప్రపంచం చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల్లో మార్పుని చూడటం సహజం. కానీ ట్రంప్‌ని నిశితంగా చూసిన వారెవరూ ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చిందని భావించటం లేదు. నియంతలే కాకుండా, ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారా అధికారం చేపట్టి నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్న నేతలు ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టటాన్ని తమకు సానుకూలంగా భావిస్తున్నారు. రష్యా అధినేత పుతిన్ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది. రష్యా పెట్టే షరతులకు ఉక్రెయిన్ అంగీకరించేలా చేసి యుద్ధాన్ని విరమింపచేస్తానని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. ఇజ్రాయెల్ నేత నెతన్యాహుకు కూడా ట్రంప్ పట్ల వ్యతిరేకత ఉందని చెప్పలేం. హమాస్ నిర్మూలన పేరుతో గాజాలో సాగుతున్న నరమేధాన్ని ఆపేలా ట్రంప్ తనపై ఒత్తిడి తెస్తారని ఇజ్రాయెల్ పాలకవర్గాలూ భావించటం లేదు. మానవహక్కుల గురించి డెమొక్రటిక్ పార్టీ సిద్ధాంతపరంగానైనా ఎంతో కొంత మాట్లాడుతుంది. రిపబ్లికన్ పార్టీకి ఈ విషయంపై డెమొక్రాట్లంతగా నోరు విప్పిన చరిత్ర లేదు. ఐరాస, ప్రపంచ ఆరోగ్య సంస్థ లాంటి అంతర్జాతీయ సంస్థలపై మొదటిదఫా అధ్యక్షుడైనప్పుడే ట్రంప్ చాలా విమర్శలను ఎక్కుపెట్టారు. ఈసారి అయినా వాటిపట్ల ట్రంప్ ధోరణి మారుతుందన్న నమ్మకం లేదు. వీటన్నిటికంటే ముఖ్యమైంది వాతావరణ మార్పులపై కార్యాచరణ. అసలు వాతావరణ మార్పులే ప్రమాదకరంగా లేవనీ ప్రమాదకరమని ప్రచారం చేసే వాళ్లవి డొల్ల వాదనేనని ట్రంప్ అనేకసార్లు ఈసడించారు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు తాను గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రకటించారు. పాత వైఖరికే కట్టుబడి ట్రంప్ వ్యవహరిస్తే ప్రపంచానికి వాతావరణపరంగా గడ్డుకాలం తప్పదనే అనుకోవాలి.ఇతర దేశాల సంగతెలా ఉన్నా ట్రంప్ గెలుపుతో భారత్‌కు లాభిస్తుందనే వారి సంఖ్య తక్కువేమీ కాదు. ట్రంప్ అతి జాతీయవాదంతో ఏకీభావం ఉండొచ్చు. కానీ ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నకాలంలో భారతీయ విద్యార్థులు, ఉద్యోగులు అభద్రతతో వణికిపోయారు. చదివిన డిగ్రీకి అనుగుణంగా చేస్తున్న ఉద్యోగాల్లేవని వారిని స్వదేశానికి పంపించిన ఘటనలు చాలా ఉన్నాయి. వీసాలను, ఉద్యోగ నిబంధనలను కట్టుదిట్టంచేసి అవకాశాలను కుదించి వేస్తారన్న భయం భారతీయుల్లో ఇప్పటికీ ఉంది. ఇక చైనాను కట్టడి చేయటానికి ట్రంప్ ప్రయత్నిస్తారనీ దీంతో అక్కడ నుంచి కంపెనీలు తరలి వస్తాయనే ఆశ ఇక్కడి అధికారపార్టీకి ఉంది. యాపిల్ లాంటి దిగ్గజ కంపెనీయే భారత్‌లో ఐఫోన్ల ఉత్పత్తిని ఇబ్బడిముబ్బడిగా పెంచుతోంది. ట్రంప్ రాజకీయాలే యాపిల్ లాంటి కంపెనీల కార్యకలాపాల తరలింపునకు అసలు కారణమని చెప్పలేం. 1990ల నాటి పరిస్థితి చైనాలో లేదు. అక్కడ వేతనాలు పెరిగాయి. ముడిసరుకుల ధరలు హెచ్చాయి. కంపెనీల దృష్టి భారత్‌వైపు మళ్లటానికి ఇవి కీలకపాత్రను పోషించాయి.ఈ పరిణామాల సంగతి ఎలా ఉన్నా... పరిపక్వత చెందిన ప్రజాస్వామ్య దేశమంటే ఒకనాడు వెంటనే గుర్తుకొచ్చేది అమెరికా. ఇటీవల కాలంలో అక్కడ కూడా జనాకర్షణ రాజకీయం విపరీతంగా పరిపక్వత పొందుతోంది! అభద్రతా భావన అక్కడి ప్రజల్లోనూ రాజ్యమేలుతోంది. నినాదప్రాయ రాజకీయాల్లో నిపుణులైన నేర్పరులే జనాభిమానాన్ని పొందుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఊహించని మలుపులు తిప్పుతున్నారు. అన్ని మలుపులూ మేలుమలుపులు కావన్నదొక్కటే ప్రస్తుతానికి నిజం!

## ఎలాంటి దానధర్మాలకు పుణ్యమెక్కువ?

సద్వచనం



ఒకవ్యక్తి దైవప్రవక్త ముహమ్మద్ (స)వారి వద్దకు వచ్చి,'ఎలాంటి దానధర్మాల వల్ల పుణ్యం లభిస్తుంది?' అని అడిగాడు.దానికాయన,:'నువ్వు ఆరోగ్యంగా ఉండి,సంపదపట్ల ప్రేమ,దాన్ని కూడబెట్టాలన్న ఆశకూడా ఉండి,ఇప్పుడు గనక దైవమార్గంలో (సత్కార్యాలు,దానధర్మాలకు) ఖర్చుపెడితే పేదరికాన్ని ఎదుర్కోవలసి వస్తుందేమోనన్నభయం కలిగిన స్థితిలో, నువ్వుదానధర్మాలు చేసినట్లయితే ఎక్కువ పుణ్యఫలం లభిస్తుంది.కాబట్టి ఆలోచిస్తూకూర్చొని,సాకులు వెదుకుతూ చివరికి మరణ సమయం సమీపించి,ప్రాణం గొంతులోకి వచ్చినప్పుడుదానధర్మాలను గురించి ఆలోచించడం,ధన సంపదల విషయంలో హితవులు చేయడం,ఫలానా వారికింత,ఫలానా వారికింత అని వీలునామాలు రాయడం సమంజసం కాదు.ఎందుకంటే,అప్పుడిక ఆ సంపద నీ ఆధీనంలో కాకుండా ఫలానా ఫలానా వారి ఆధీనంలోకే వెళ్ళిపోతుంది.' అని చెప్పారు.అంటే,సాధారణంగా మనుషుల బలహీనత ఏమిటంటే,వారు అన్నివిధాలా ఆరోగ్యంగా,సలక్షణంగా ఉన్నప్పుడు,మృత్యువు కళ్ళముందు కనబడకుండా అదృశ్యంగా ఉన్నప్పుడు దైవమార్గంలో, దానధర్మాలకు,



సత్కార్యాలకు ఖర్చుపెట్టాలంటే ప్రాణం ఒప్పదు.వెనకాముందు ఆలోచిస్తారు,సంకోచిస్తారు.పిసినారితనం వహిస్తారు.షైతాన్ వారి మనసుల్లో దూరి కుశంకలు రేకెత్తిస్తాడు.'నువ్వగనక పేదసాదలు, పుణ్యం,సత్కార్యం అంటూ ఖర్చుచేస్తూపోతే అంతాఅయిపోతుంది.చివరికి ఏమీ మిగలదు.రిక్తహస్తాలతో ఇతరులముందు యాచించాల్సిన దుస్థితి దాపురిస్తుంది.'అంటూనూరిపోస్తాడు.దీంతో వాళ్ళచెయ్యి ఆగిపోతుంది.మంచి పనులకు మనసు ఒప్పదు.కాని మృత్యువు కళ్ళముందు నిలబడినప్పుడు,జీవితంపైఆశ సన్నగిల్లినప్పుడు చివరి దశలో దానధర్మాలు గుర్తుకొస్తాయి.

అందుకే ప్రవక్తమహనీయులు ఇలాంటి వైఖరి సరి కాదని ఉపదేశించారు.అందం,ఆరోగ్యం,కలిమి,యవ్వనం,సమస్యలు,బాధ్యతలు,భవిష్యత్తు అన్నీ ముందున్నప్పటికీ,దైవప్రసన్నతకోసం,పరలోక పుణ్యఫలాపేక్షతో, కరుణామయుని వాగ్దానాలపై పరిపూర్ణవిశ్వాసంతో ఆస్థితిలో మనస్ఫూర్తిగా దైవమార్గంలో అగత్యపరులైన నిస్సహాయ ప్రజలకోసం ఖర్చుపెట్టడం దేవుని దృష్టిలో అన్నిటికన్నా అమూల్యమైన,స్వీకారయోగ్యమైన సత్కార్యం.ఇలాంటి వారే సాఫల్యం పొందుతారని పవిత్ర ఖురాన్ చెబుతోంది.

అందుకని,కాటికి కాళ్ళు జాపేవరకు ఆగకుండా,సత్కార్యాల్లో తొందరపడాలి.దానధర్మాలతో సహా మనుషులు మంచిమనసుతో ఆచరించే సత్కార్యాలన్నీ ప్రళయదినాన వారికి రక్షణగా నిలుస్తాయి.ప్రళయదినపు ఎండ ప్రచండత నుండి నీడనిచ్చి కాపాడతాయి.దానధర్మాలు దేవుని ఆగ్రహాన్ని చల్లబరుస్తాయి.నీచమైన చావునుండి రక్షిస్తాయి. కనుక బాధ్యతల బాదరబందీలో ఉంటూనే సత్కార్యాలు ఆచరించాలి.ఏసమస్యా లేనప్పుడు ఆచరించడం గొప్పకాదు.సమస్యల సుడిగుండాన్ని ఈదుతూనే వక్రమార్గం పట్టకుండా ధర్మబద్ధంగా సంపాదించి సత్కార్యాల్లో వ్యయ పరచాలి.ఇదే అసలైన సత్కార్యం.దైవం అందరికీఇలాంటి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకుందాం.

## చిట్టి ఆవాలు గట్టి ప్రయోజనాలు!




ఆవాలలో మెగ్నీషియం, కాల్షియం, మాంగనీస్, జింక్, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్లు, పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. డైటరీ కొవ్వులు, కార్బొహైడ్రేట్లు, బీటా కెరోటిన్, పొటాషియం, సోడియంతోపాటు అన్ని రకాల విటమిన్లు అధిక మోతాదులో లభిస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి.
ఆవాలు జీర్ణశక్తిని వృద్ధి చేస్తాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి.
వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంటాయి.
ఆవాలలో ఉండే ఘాటైన నూనెలు.. రక్తప్రసరణను వేగవంతం చేస్తాయి. క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతాయి.
గొంతునొప్పి, దగ్గు, జ్వరం వేధిస్తుంటే.. మరుగుతున్న నీళ్లలో చిటికెడు ఆవపొడి, తేనె వేసి తాగితే, ఉపశమనం లభిస్తుంది.
మైగ్రేన్‌ను మటాష్ చేసే శక్తి.. చిట్టి ఆవాల సొంతం. ఆవాలను మెత్తగా నూరి.. తలనొప్పి వస్తున్న వైపు లేపనంగారాస్తే మైగ్రేన్ తగ్గుతుంది.
శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను బయటికి పంపే గుణం ఆవాలకు ఉన్నది. వాంతులు, నీళ్ల విరేచనాలతో బాధపడేవారు.. ఆవాల పొడిని కడుపు భాగంలో రాసుకుంటే ఉపశమనం లభిస్తుంది.
కీళ్ల నొప్పులకూ ఆవాలు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఆవాల ముద్దను, కర్పూరంతో కలిపి కీళ్లపై రాసుకుంటే.. నొప్పులు తగ్గుముఖం పడుతాయి.

# స్నేహమే శాశ్వతం



ఇద్దరు మిత్రులు ఎడారి గుండా నడుస్తున్నారు. అలా పోతూ ఉండగా ఇద్దరి మధ్య ఏదో విషయంలో వాదులాట జరిగింది. కోపంలో ఒకడు తన మిత్రుణ్ని చెంపమీద కొట్టాడు. అయితే, చెంపదెబ్బ తిన్న వ్యక్తి 'నా మిత్రుడు నన్ను కొట్టడంతో, ఈ రోజు నా మనసు గాయపడింది' అని ఇసుక మీద రాశాడు. ఆ తర్వాత వాళ్లు యథావిధిగా తమ నడక కొనసాగించారు. కొంచెం సేపటికి ఓ ఒయాసిస్సు దగ్గరికి చేరుకున్నారు. అందులో స్నానం చేసి అలసట తీర్చుకోవాలని అనుకున్నారు. ఇంతలో చెంపదెబ్బ తిన్న మిత్రుడు ఒయాసిస్సులో మునిగిపోతున్నాడు. అంతే అతని మిత్రుడు అంతకుముందటి సంఘటనను ఏమీ పట్టించుకోకుండా తన స్నేహితుణ్ని ఆపద నుంచి కాపాడాడు. ప్రాణభిక్ష పెట్టాడు. ఒయాసిస్సు నుంచి బయటికి వచ్చిన తర్వాత 'ఈ రోజు నా ప్రాణస్నేహితుడు నన్ను రక్షించాడు' అని చెంపదెబ్బ తిన్న వ్యక్తి రాతిమీద చెక్కాడు. అప్పుడు రెండో వ్యక్తి తన స్నేహితుడు చేసినదానికి ఆశ్చర్యపోయాడు. "నేను కొట్టిన విషయాన్నేమో ఇసుకమీద రాశావు. మరిప్పుడేమో నేను కాపాడిన విషయాన్ని రాయి మీద చెక్కావు. ఎందుకు?" అని ప్రశ్నించాడు. అప్పుడు చెంపదెబ్బ తిన్న వ్యక్తి.. "మన మిత్రులెవరైనా అనుకోకుండా మనల్ని గాయపరిస్తే, ఇసుక మీద రాస్తే ఆ బాధ తీరిపోతుంది. విషయం గాలికి కొట్టుకుపోతుంది. అదే సాయం చేసినప్పుడు మాత్రం ఎప్పటికీ గుర్తుండేలా శిల మీద చెక్కాలి. అప్పుడే మిత్రుడి గొప్పతనం, అవసరం ప్రపంచానికి తెలిసి వస్తుంది" అని బదులిచ్చాడు. ఈ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మనం కూడా మిత్రులతో తలెత్తిన విభేదాలు మర్చిపోదాం. మంచిని మాత్రమే గుర్తుంచుకుందాం. స్నేహాన్ని శాశ్వతం

# వారాంతపు వ్యాయామం!



ఉరుకులు పరుగుల జీవితం.. కొందరిని వీకెండ్ వారియర్లుగా మార్చేస్తున్నది. ఏ పని పూర్తిచేయాలన్నా.. శని, ఆదివారాల కోసమే ఎదురు చూడాల్సి వస్తున్నది. చివరికి వ్యాయామం కూడా.. వారాంతాలకే పరిమితం అవుతున్నది. అయితే.. ఈ వారాంతపు వ్యాయామం కూడా మంచి ఫలితాలే ఇస్తున్నదని ఇటీవలి ఓ అధ్యయనం వెల్లడించింది.
వారానికి 150 నిమిషాలు (రోజుకు 30 నిమిషాలు %-% 5 రోజులపాటు) వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సెంటర్స్ ఫర్ డిసీస్ కంట్రోల్ (సీడీసీ) సూచనలు చెబుతున్నాయి. అయితే, వారంలో ఒకటి లేదా రెండు రోజుల్లో ఈ 150 నిమిషాల వ్యాయామం చేసినా అవే ఫలితాలు కనిపిస్తాయని ఒక అధ్యయనంలో తేలింది. నిత్యం వ్యాయామం చేసేవారితో పోలిస్తే.. వారాంతాల్లో వ్యాయామం చేసేవారు దాదాపు 264 వ్యాధుల బారినుంచి తప్పించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం, ఊబకాయం లాంటి వ్యాధులు కూడా దూరమవుతాయని అంటున్నారు.
పరిశోధనలో భాగంగా 89,573 మందికి చెందిన ఫిట్‌నెస్ ట్రాకర్ల నుంచి డేటాను సేకరించారు. వీరిలో 30,228 మంది అరుదుగా వ్యాయామం (వారానికి 150 నిమిషాల కంటే తక్కువ) ఉండగా.. 37,872 మంది వారాంతాల్లో వ్యాయామం (ఒకటి, రెండు రోజుల్లో 150 నిమిషాలు) చేసేవారు.. మరో 21,473 మంది నిత్య వ్యాయామం (వారంలో కనీసం 150 నిమిషాలు) చేసేవారు ఉన్నారు. వారి ఫిట్‌నెస్ ట్రాకర్ల డేటా ఆధారంగా.. వారి ఆరోగ్య పరిస్థితులను అంచనా వేశారు. ఈ సందర్భంగా వారాంతాల్లో వ్యాయామం చేసేవారు కూడా నిత్యం వ్యాయామం చేసేవారితో సమానంగా ఆరోగ్య ప్రయోజనాలు పొందుతున్నారని తేల్చారు. వారిలోనూ గుండెపోటు వచ్చే ప్రమాదం 27 శాతం, బ్రెయిన్ స్ట్రోక్ 21 శాతం, మధుమేహం 43 శాతం తగ్గుతుందని వెల్లడించారు. వారంలో 150 నిమిషాల వ్యాయామం అనేది ఒక మ్యాజిక్ నంబర్ లాంటిదనీ, దాన్ని వారంలో ఎప్పుడు దాటినా మంచి ఫలితాలే ఉంటాయని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు.

# రింగుల జుట్టుకు రక్షణ..




రింగుల జుట్టు.. ఒత్తుగా కనిపిస్తుంది. అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తుంది. కానీ, కర్లీ హెయిర్ కొన్ని కష్టాలనూ తెచ్చిపెడుతుంది. అది చిక్కులు పడితే.. సరిచేయడానికి చాలా సమయం పడుతుంది. దువ్వెన వాడితేనేమో జుట్టు తెగిపోతుంది, రాలిపోతుంది. కొన్ని చిట్కాలు పాటిస్తే.. రింగుల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.
వెంట్రుకలు తడిగా ఉన్నప్పుడు దువ్వుకోకపోవడమే మంచిది. తడి ఉన్నప్పుడు చిక్కుబడితే విప్పడం చాలా కష్టం. దువ్వెనను వాడితే.. వెంట్రుకలు తెగిపోవడం, రాలిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.
షాంపూ చేయడానికి ముందే వెంట్రుకలకు నూనెను పట్టించి, బాగా మసాజ్ చేయాలి. కొబ్బరి లేదా ఆవ నూనెలు వాడటం వల్ల జుట్టు మందంగా మారుతుంది. వెంట్రుకలను వదులుగా చేస్తాయి.
జుట్టు ఎక్కువగా చిక్కులు పడటానికి కారణం.. వెంట్రుకలు పొడిబారడం. జుట్టులో తేమ లేకుంటే.. నిర్జీవంగా, సుడులు సుడులుగా అల్లుకుపోతుంది. ఇలాంటి సమస్య ఉన్నవారు మాయిశ్చరైజింగ్, ఆయిల్ బేస్డ్ షాంపూలను వాడాలి. షాంపూ చేసిన తర్వాత కండీషనర్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. షాంపూలతో ఇబ్బంది అనుకుంటే.. బియ్యం కడిగిన గంజి నీటిని ఉపయోగించినా మంచి ఫలితం ఉంటుంది.
పొడి జుట్టు సమస్యను హెయిర్ మాస్క్ సమర్థంగా నివారిస్తుంది. పెరుగు-తేనె కలిపి ఇంట్లోనే హెయిర్ మాస్క్ తయారుచేసుకోవచ్చు. ఈ మాస్కులు జుట్టును మృదువుగా, బలంగా మారుస్తాయి.
కొందరు వెంట్రుకలు తడి ఆరిన తర్వాతే సీరమ్‌ను అప్లయ్ చేస్తారు. కానీ, సీరమ్‌ను ఎప్పుడైనా.. తడి జుట్టు మీదే వాడాలి.
హెయిర్ డ్రయర్ వాడటం వల్ల జుట్టు తేమను కోల్పోతుంది. అందుకే, టవల్‌ను ఉపయోగించే.. జుట్టును తడి ఆరనివ్వాలి. ఇందుకోసం మైక్రోఫైబర్ టవల్ మంచిది. మృదువుగా తుడిస్తేనే.. జుట్టు రాలకుండా ఉంటుంది.

## నిమ్మరసంతో నిగనిగ



ఎక్కువ సేపు బయట తిరిగినప్పుడు ఎండ ప్రభావం వల్ల ముఖం, చేతులూ, పాదాలు నల్లగా మారతాయి. ఇంట్లో ఉండే పదార్థాలతోనే ఆ నలుపు ఎలా వదిలించుకోవాలోచూద్దాం.
-రెండుమూడు చెంచాల పెరుగులో కొద్దిగా పసుపు కలపాలి. ఐదు నిమిషాలయ్యాక ఈ మిశ్రమాన్ని చేతులకు రాసి మర్దన చేయాలి. ఇది పూర్తిగా ఆరాక కడిగేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కనీసం రెండు వారాలు రాసుకొని చూడండి. నలుపు తగ్గుతుంది.
- ఒక పెద్ద పాత్రలో గోరువెచ్చని నీళ్లు తీసుకుని అందులో రెండు నిమ్మకాయల రసం కలపాలి. అందులో ఓ అరగంటపాటు పాదాలు ఉంచాలి. నలుపు సమస్య ఎక్కువగా ఉందనుకుంటే నిమ్మరసాన్ని నీళ్లలో కలపకుండా నేరుగా పాదాలకే రాసుకోవచ్చు. ముఖ్యంగా మోచేతి నలుపు తగ్గించడానికి ఈ చిట్కా పనిచేస్తుంది.
- రెండు చెంచాల కీరా రసంలో, ఒక చెంచా నిమ్మరసం, చిటికెడు పసుపు కలపాలి. దీన్ని చేతులకు పట్టించి, ఆరిపోయాక కడిగేయాలి. దీనికి బదులుగా సమస్య ఉన్న ప్రాంతంలో తాజా కీరదోస ముక్కల్ని కూడా రాసి చూసుకోవచ్చు.
- ముఖం నల్లగా మారితే సెనగపిండి పూత ప్రయత్నించి చూడొచ్చు. రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో చిటికెడు పసుపూ, ఒక చెంచా పాలు కలపాలి. చల్లదనం కోసం కొన్ని గులాబీనీళ్లు కూడా వాడొచ్చు. ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా వేసుకుని పూర్తిగా ఆరిపోయాక చల్లటి నీళ్లతో కడిగేసుకుంటే చాలు..శరీరం చురుగ్గా పనిచేయాలన్నా, మెదడు సరిగ్గా ఆలోచించాలన్నా కూడా అవసరమైన శక్తి ఆహారం ద్వారా అందాలి. ముందు అల్పాహారం ఎట్టిపరిస్థితుల్లోనూ మానేయకూడదు. గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే ఆహార పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అంటే ఎక్కువ మొత్తంలో పీచు, సమపాళ్లలో కొవ్వు, మాంసకృత్తులు ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం ఆకుకూరలూ, కూరగాయలూ, చేపలూ, పాలూ, పెరుగూ, పప్పుధాన్యాలు వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. అవసరమైన పోషకాలను శరీరానికి అందిస్తాయి. మానసిక శారీరక ఆరోగ్యానికి కారణం అవుతాయి. రాత్రిపూట తినే ఆహారం తేలికగా, స్వల్పంగా ఉండేలా చూసుకుంటే నిద్రలేమి బాధించదు. ఈ జాగ్రత్తలూ మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతాయి.

# ఆ జానర్ ఎప్పటికీ ఈ జానకిదే!



బుల్లితెరపై తన నటనతో ప్రేక్షకులను ఏడిపించే జానకి.. కెమెరా ఆఫ్ అయితే మాత్రం సరదా కబుర్లు, జోక్‌లతో అందరిలో హుషారు నింపే జయశ్రీ. రీల్‌కి, రియల్‌కి ఏమాత్రం పొంతన లేకుండా ఉంటుందామె. అప్పుడే ఏడిపిస్తుంది, అంతలోనే కడుపు చెక్కలయ్యేలా నవ్విస్తుంది. పన్నెండేళ్ల ప్రాయంలో తెరకు పరిచయమైన ఈ కన్నడ కస్తూరి కన్నడ, మలయాళం, తమిళం, ఒడియా, హిందీతోపాటు తెలుగులోనూ పలు సినిమాలు, సీరియల్స్‌లో నటించి ప్రేక్షకులను అలరించింది. జీ తెలుగు 'పడమటి సంధ్యారాగం' జానకిగా తెలుగువారికి బాగా దగ్గరైన జయశ్రీ రాజ్ జిందగీతో పంచుకున్న ముచ్చట్లు..
'పడమటి సంధ్యారాగం' సీరియల్లో నా ఫస్ట్ షాట్ ఇప్పటికీ గుర్తుంది. సోలో షాట్.. సెంటిమెంట్ సీన్. నిజానికి నాకు బాగా నచ్చే జానర్ అది. సెంటిమెంట్ సీన్ అంటే నేనే కనబడాలి అనుకుంటా. పన్నెండేళ్ల వయసులోనే పరిశ్రమకు వచ్చాను. నా మొదటి సీరియల్ వెయ్యికిపైగా ఎపిసోడ్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా ప్రసారమైంది. ఆ వయసులో నాకు యాక్టింగ్ గురించి అంతగా తెలియదు. కానీ, ఒకసారి కెమెరా ముందుకు వచ్చాక నటనపై ఇష్టం పెరిగింది. దాన్నే కెరీర్‌గా మలుచుకోవాలని డిసైడ్ అయ్యా. ఇప్పటికి దాదాపు 50 సీరియల్స్‌లో హీరోయిన్‌గా చేశాను. కన్నడలో నలభై దాకా సినిమాల్లో నటించాను. తెలుగులో ఇప్పటివరకు నాలుగు సీరియల్స్‌తోపాటు ఒక సినిమా చేశా. మంచి అవకాశాలు వస్తున్నాయి. పాజిటివ్, నెగెటివ్ అనే తేడా లేకుండా రకరకాల పాత్రలు పోషించాను. పలు అవార్డులూ అందుకున్నాను.
మాది సంప్రదాయ కుటుంబం. అన్నయ్య, నేను ఇద్దరమే అవడంతో నేను చాలా గారాబంగా పెరిగాను. మా తల్లిదండ్రులు అన్ని విషయాల్లో మాకు స్వేచ్ఛ ఇచ్చారు. ఆ విషయంలో ఎప్పటికీ వారికి రుణపడి ఉంటాను. అంతేకాదు మా కుటుంబంలో నేనే మొదటి నటిని. నా కెరీర్ ఆరంభం నుంచీ మా అమ్మానాన్నల మద్దతు ఉంది. చిన్న వయసులోనే కెరీర్ ప్రారంభించడంతో వరుస ప్రాజెక్ట్స్‌తో చదువుకోవడానికి సమయం ఉండేది కాదు. దీంతో స్కూల్‌కి, కాలేజీకి సరిగ్గా వెళ్లేదాన్ని కాదు. అయితే, చదువును నిర్లక్ష్యం చేయలేదు. ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ చేశా.
నేను ఏ ప్రాజెక్ట్ ఒప్పుకొన్నా ఆ పాత్రలో ఇమిడిపోవడానికి ప్రయత్నిస్తా. రెండో షాట్ తీసుకోవడం నాకు నచ్చదు. ఇప్పటివరకు అలాంటి సందర్భం రాలేదు. అందుకే సెట్‌లో



అందరూ నన్ను సింగిల్ టేక్ ఆర్టిస్ట్ అంటారు. ఏ విషయాన్నయినా తొందరగా నేర్చుకుంటాను. అది దేవుడిచ్చిన వరమే అని భావిస్తాను. మొదటిసారి తెలుగులో అవకాశం వచ్చినప్పుడు భాష రాదని ఒకింత కంగారుపడ్డాను. కానీ, మా ఆయన ధైర్యం చెప్పడంతో ఓకే అన్నాను. షూటింగ్ మొదలయ్యాక దర్శకుడు, సహనటులు, ప్రొడక్షన్ టీమ్ ఆదరణ చూసి ఆశ్చర్యపోయా. గొప్పగా అనిపించారు. సీరియల్ ప్రసారమయ్యాక ప్రేక్షకులు రిసీవ్ చేసుకున్న తీరు నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా.. 'పడమటి సంధ్యారాగం.. జానకి' అంటూ ప్రేమగా పలకరిస్తారు. నాకు తెలుగులో మొదటి అవకాశం ఇచ్చిన మల్లెమాల ప్రొడక్షన్స్‌కి థ్యాంక్స్. కన్నడలో నా మొదటి సీరియల్ 'మాయామృగ'. అందులో నా పాత్ర పేరు శారద. ఇప్పటికీ కన్నడిగులు 'శారద' అనే పిలుస్తారు. కన్నడ ప్రేక్షకులు తమ అభిమానాన్ని లైవ్‌లో చూపిస్తారు. అంటే వాళ్లను కలిసినప్పుడు ఆ అభిమానం తెలుస్తుంది. కానీ, తెలుగు ప్రేక్షకులు ప్రత్యేకం. సోషల్ మీడియాలో వాళ్లు కురిపించే అభిమానం చాలా సంతోషాన్నిస్తుంది. నిజానికి నేను సోషల్ మీడియా పర్సన్‌ని కాదు. నా పర్సనల్ లైఫ్‌కి సంబంధించిన ఏ విషయాలూ పంచుకోను. నా కుటుంబానికీ ప్రైవసీ ఉండాలని కోరుకుంటా. కానీ, నా అభిమానులు మాత్రం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేకపోయినా ప్లీజ్ మేడమ్ అప్‌డేట్‌గా ఉండండి, రీల్స్ పెట్టండి అని కామెంట్స్ పెడుతూ ఉంటారు. ఇందరి అభిమానం పొందడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. మరిన్ని మంచిపాత్రలతో మిమ్మల్ని అలరిస్తాను.

**నటన చూసే అవకాశాలు**

నా కెరీర్ ఆరంభం నుంచీ అవకాశం కోసం ఎవరినీ అడగలేదు. ఇప్పటివరకు కనీసం ఫొటో షూట్ కూడా చేయలేదు. నా నటన చూసే నాకు అవకాశాలు ఇచ్చారు. మా ఆయన కూడా పరిశ్రమకు చెందినవారే! దీంతో పెండ్లి తర్వాత కూడా కెరీర్ కొనసాగించాను. మావారు, పాప నాకు చాలా సపోర్ట్ చేస్తారు. మాకు నిర్మాణ సంస్థ ఉంది. కన్నడలో కొన్ని సినిమాలు, సీరియల్స్ నిర్మించాం. నటిగానే కాకుండా నిర్మాత, వ్యాపా రవేత్త, సామాజిక కార్యకర్తగానూ బాధ్యతలు పోషిస్తున్నా. రాజకీయాల్లోనూ చురుగ్గా ఉంటాను. బిజీ షెడ్యూల్స్ వల్ల నా కుటుంబానికి సమయం ఇవ్వలేకపోతున్నా అనే బాధ తప్ప చాలా సంతోషంగా ఉన్నా.

## పైల్స్ సమస్యను తగ్గించే చిట్కా..!

పైల్స్... ఈ సమస్య ఎవరికైనా వచ్చిందంటే చాలు. అప్పుడు కలిగే బాధను మాటల్లో చెప్పలేం. కాలకృత్యాలు తీర్చుకుంటానికి వెళ్లినప్పుడల్లా టాయిలెట్‌లో నరక యాతన అనుభవించాల్సిందే. ఆ తరువాత కూడా మంట, నొప్పితో సతమతం అవ్వాల్సిందే. అయితే పైల్స్ అనేవి రావడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. మలబద్ధకం, థైరాయిడ్, డయాబెటిస్, మాంసం, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తినడం, ఎక్కువగా కూర్చుని ఉండడం.. వంటివి దాని వెనుక ఉన్న కొన్ని కారణాలు. ఈ క్రమంలో ఏ కారణం వల్ల పైల్స్ సమస్య వచ్చినా అది ఓ పట్టాన తగ్గదు. అయితే కింద ఇచ్చిన కొన్ని చిట్కాలు పాటిస్తే దాంతో పైల్స్ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. మరి ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని బిర్యానీ ఆకులు (బే లీవ్స్), మూడు వెల్లుల్లి రెబ్బలు వేయాలి. అనంతరం ఆ నీటిని 10 నిమిషాల పాటు బాగా మరిగించాలి. మిశ్రమం మరిగాక దాన్ని చల్లార్చి సమస్య ఉన్న ప్రదేశంలో రాయాలి. ఇలా రోజుకు 3 సార్లు చేస్తుంటే పైల్స్ బాధించవు.
2. చమోమిల్ (తెల్ల చామంతి) పూవును తీసుకుని దాన్ని నీటిలో వేసి డికాక్షన్ కాయాలి. ఆ డికాక్షన్‌ను చల్లార్చి సమస్య ఉన్న ప్రదేశంలో రాస్తే ఫలితం ఉంటుంది.
3. చిన్న గ్లాస్‌లో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని అందులో కొన్ని కాటన్ బాల్స్ వేసి నానబెట్టాలి. కొద్ది సేపు ఆగాక వాటిని తీసి సమస్య ఉన్న ప్రదేశంలో రాస్తే పైల్స్ నుంచి ఉపశమనం లభిస్తుంది.
4. కలబంద (అలోవెరా) ఆకులను తీసుకుని వాటిని మధ్యలోకి చీల్చి వాటి నుంచి గుజ్జును సేకరించాలి.

# మెంతి కూరతో కలిగే లాభాలివే..!



మెంతి ఆకులను అనేక మంది కూరగా చేసుకుని తింటారు. కొందరు పలు వంటకాల్లో దీన్ని వేస్తారు. అయితే ఎలా వండుకుని తిన్నా మెంతి ఆకుల వల్ల మనకు అనేక అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. పలు అనారోగ్య సమస్యలు నయమవుతాయి. శరీరానికి కావల్సిన పోషకాలు కూడా అందుతాయి. ఈ క్రమంలోనే మెంతి ఆకు వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.
. లివర్ సమస్యలను తొలగించడంలో మెంతికూర బాగా పనిచేస్తుంది. లివర్‌ను ఇది శుభ్రం చేస్తుంది. గ్యాస్, పేగుల్లో ఏర్పడే సమస్యలు తొలగిపోతాయి. డయేరియాకు చక్కని మందుగా పనిచేస్తుంది. శ్వాసకోశ సమస్యలు మాయమవుతాయి.
మెంతికూర ఆకులు రక్తంలోని లిపిడ్ లెవల్స్‌పై మెరుగైన ప్రభావం చూపుతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. మెంతి ఆకులను కొంత నీటిలో రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని వడకట్టి తాగితే చక్కని ఫలితం ఉంటుంది.
యాంటీ డయాబెటిక్ గుణాలను మెంతి కూర కలిగి ఉంది. రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. టైప్ 2 డయాబెటిస్‌ను నయం చేయడంలో బాగా పనిచేస్తుంది.
మెంతికూరలోని ఔషధ కారకాలు రక్తం గడ్డకట్టకుండా చూస్తాయి. హార్ట్ అటాక్, ఇతర గుండె సంబంధ వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్లు మెంతి కూరలో ఉన్నాయి. ఇవి శరీర కణజాలాన్ని రక్షిస్తాయి.
చర్మాన్ని ప్రకాశవంతంగా చేయడంలో మెంతి కూర బాగా ఉపయోగపడుతుంది. ప్రధానంగా ముఖంపై ఏర్పడే మచ్చలు తొలగిపోతాయి. మెంతి ఆకులను పేస్ట్‌గా చేసి జుట్టు కుదుళ్లకు పట్టించి కొంత సేపటి తరువాత తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యవంతంగా మారుతుంది. తరచూ ఇలా చేయడం వల్ల వెంట్రుకలు గట్టిపడి ప్రకాశవంతంగా తయారవుతాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్
శుక్రవారం
8 । నవంబర్ । 2024



## ట్రంప్ విజయంతో 300 బిలియన్ డాలర్లకు చేరువలో ఎలన్ మస్క్ వ్యక్తిగత సంపద..!




**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికతో టెస్లా సీఈఓ ఎలన్ మస్క్ వ్యక్తిగత నికర సంపద గురువారం ఒక్కరోజే 26 బిలియన్ డాలర్లు వృద్ధి చెందింది. ట్రంప్ ఎన్నికతో యూఎస్ స్టాక్ మార్కెట్లలో పాజిటివ్ ధోరణి కనిపించింది. టెస్లా షేర్లు పుంజుకున్నాయి. టెస్లా షేర్లు 14.75 శాతం వృద్ధి చెంది 288.53 డాలర్ల వద్ద ముగిశాయి. దీంతో ఒక్కరోజే ఎలన్ మస్క్ వ్యక్తిగత సంపద 290 బిలియన్ డాలర్లకు పెరిగింది. 300 బిలియన్ డాలర్ల మార్కుకు అత్యంత చేరువలో ఉన్నారు. ఈ ఏడాదిలో ఎలన్ మస్క్ సంపద 60 బిలియన్ డాలర్లు పెరిగింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలుపు కోసం ఎలన్ మస్క్ విస్తృత ప్రచారం చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ (మాజీ ట్విట్టర్)ను వినియోగించారు. తన మద్దతుదారులు, అభిమానుల నుంచి 120 మిలియన్ డాలర్ల విరాళాలు సేకరించారు. ఫ్లోరిడాలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ ఎలన్ మస్క్ ఒక స్టార్ అని అభినందనల్లో ముంచెత్తారు.




## రెండు రోజుల లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు..




**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ గెలవడంతో బుధవారం దూసుకుపోయిన దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నేల చూపులు చూస్తున్నాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాలు తప్పడం లేదు. ఈ రోజు రాత్రి ఫెడ్ మీటింగ్ నిర్ణయాలు రానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మంగళ, బుధవారాలు లాభాలు అర్జించిన సూచీలు ఈ రోజు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. 80 వేల దిగువకు పడిపోయింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నష్టాల్లో కదలాడుతోంది

బుధవారం ముగింపు (80, 378)తో పోల్చుకుంటే దాదాపు 200 పాయింట్ల లాభంతో 80, 563 వద్ద గురువారం ఉదయం మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కొద్ది సేపటికే నష్టాల్లోకి జారుకుంది. 80 వేల మార్క్ దిగువకు పడిపోయింది. గరిష్టం నుంచి ఏకంగా వెయ్యి పాయింట్లు కోల్పోయి 79, 487 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 858 పాయింట్ల నష్టంతో 79, 533 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ఒక దశలో 280 పాయింట్లకు పైగా పడిపోయింది. ప్రస్తుతం 260 పాయింట్ల నష్టంతో 24, 218 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో అపోలో హాస్పిటల్స్, గుజరాత్ గ్యాస్, చంబల్ ఫెర్టిలైజర్స్, గెయిల్ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. హిందోల్కా, గ్లెన్‌మార్క్, ముత్తూట్ ఫైనాన్స్, ఎస్కార్ట్స కుబోటా షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 21 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 485 పాయింట్ల నష్టంలో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.31గా ఉంది.

## భారత్‌పై సుంకాల కత్తి



**న్యూఢిల్లీ-నవభూమి:** నాకు అన్నింటి కన్నా అమెరికా ప్రయోజనాలే ముఖ్యం' (అమెరికా ఫస్ట్) అని ఎన్నికలకు ముందే ట్రంప్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు. ఇందుకోసం 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' పేరుతో ఓటర్లను ఆకర్షించి మరోసారి శ్వేతసౌధాధిపతి కాబోతున్నారు. దీంతో ట్రంప్ ద్వితీయ పట్టాభిషేకం ప్రభావం భారత ఎగుమతులు, ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉండబోతోందో పరిశీలిద్దాం.ప్రస్తుతం అమెరికా మన దేశానికి అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఏడాది రెండు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం వస్తు, సేవలతో కలిపి 19,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.16.01 లక్షల కోట్లు) చేరింది. ఇందులో మన దేశానికే మిగులు ఉంది. ప్రధాని మోదీతో ఎంత దోస్తానా ఉన్నా 'తమ్ముడు తమ్ముడే, పేకాట పేకాటే' అనేలా భారత్ నుంచి వచ్చే దిగుమతులపైనా సుంకాల (టారిఫ్) పెంపు తప్పదని ట్రంప్ ఇప్పటికే తేల్చేశారు. దీంతో మన దేశానికి చెందిన టెక్స్‌టైల్, ఆటోమొబైల్, ఫార్మా కంపెనీలు బిక్కు బిక్కు మంటున్నాయి.

మన ఐటీ కంపెనీల ఆదాయాల్లో 80 శాతానికి ఇప్పటికీ అమెరికానే దిక్కు. మన ఐటీ కంపెనీలు హెచ్-1బీ వీసాలపై అనేక మంది భారత ఐటీ నిపుణులను అమెరికా పంపించి, అక్కడి ప్రాజెక్టులు పూర్తి చేస్తుంటాయి. స్థానిక అమెరికన్లతో పోలిస్తే వీరికి చెల్లించే జీతాలు తక్కువ. ఈ వీసాలతో స్థానిక అమెరికన్లకు పెద్దగా ఉద్యోగాలు దొరకడం లేదని ఎప్పటి నుంచో విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ వీసాల జారీని కట్టుదిట్టం చేయడంతో పాటు, జీతాల వ్యత్యాసాన్నీ రూపుమాపుతానని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో హామీలు గుప్పించారు. ఇదే జరిగితే భారత ఐటీ నిపుణులకు అమెరికా ఒక కలగానే మిగిలి పోతుంది. అధిక జీతాల భారంతో భారత ఐటీ కంపెనీల ఖర్చులు పెరిగిపోయి వాటి ఆదాయాలు, లాభాలకూ గండి పడే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. అదే జరిగితే ఐటీ రంగంలో మరిన్ని కొలువుల కోతలు తప్పక పోవచ్చు.

**అవకాశాలూ ఉన్నాయ్**

అమెరికా ఫస్ట్ అని ట్రంప్ ఎంతగా అరిచి గీపెట్టినా, వాస్తవ పరిస్థిలు అందుకు పూర్తిగా కలిసి రాకపోవచ్చు. భారత్‌కు మరంత దగ్గర కావడం ద్వారా చైనాకు సైనికంగానేగాక, ఆర్థికంగానూ చెక్ పెట్టాలనేది అమెరికా వ్యూహం. చైనా అంటేనే పగబట్టిన తాచులా లేచే ట్రంప్, ఈ వ్యూహానికి మరింత పదును పెడతారని భావించవచ్చు. దీంతో అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే అనేక అమెరికా కంపెనీలు తమ చైనాం వ్యూహంలో భాగంగా భారత్, వియత్నాం, థాయ్‌లాండ్, ఇండోనేషియా వైపు చూస్తున్నాయి. యాపిల్ కంపెనీ ఇప్పటికే తన అన్ని మోడళ్ల ఐ ఫోన్లను భారత్‌లో అసెంబ్లింగ్ చేయించుకుంటోంది. ఇక అమెరికా ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్, చైనాకు గుడ్‌బై చెప్పి భారత్‌లో తన వ్యాపారాన్ని పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు మన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. దీంతో ట్రంప్ భారత దిగుమతులపై సుంకాల పెంపు విషయంలో ఎన్నికల ప్రచారంలో చెప్పినంత కఠినంగా ఉండకపోవచ్చని భావిస్తున్నారు.ఒకవేళ ట్రంప్ ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టు భారత దిగుమతులపైనా సుంకాల పెంపుకు సిద్ధమైతే, ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై సుంకాలు పెంచడం భారత్‌కూ తప్పదు. అమెరికాలో ఔషధాల ధరలు తక్కువగా ఉండడానికి ప్రధాన కారణం మన ఫార్మా కంపెనీలే. ట్రంప్ ఎన్ని ప్రోత్సాహకాలు, రాయితీలు ఇచ్చినా అమెరికా ఫార్మా కంపెనీలు, మన కంపెనీలంత చౌకగా జెనరిక్ ఔషధాలు అందించలేవు. 'అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా, మన దేశం అందించినంత సమర్థవంతంగా మరే దేశం అమెరికా కంపెనీలకు ఐటీ సేవలు అందించలేదు.

### తెలుగు రొమాంటిక్ కామిడీ కోసం వేచి చూస్తున్నారా? మీరు టాటా ప్లే సౌత్ టాకీస్‌లో

# 'తెల్లవారితే గురువారం'ను మిస్ కావద్దు




**న్యూఢిల్లీ-నవభూమి:** ది టాటా ప్లే సౌత్ టాకీస్ (సర్వీస్ నంబర్ 350)లో చమత్కారమైన కథాంశం, అద్భుతమైన ప్రదర్శనలతో తెల్లవారితే గురువారం మాయాజాలాన్ని ఆస్వాదించండి

టాటా ప్లే సౌత్ టాకీస్‌లో 8 నవంబరు 2024న తెలుగులో రాత్రి 7 గంటలకు ప్రసారమయ్యే తెల్లవారితే గురువారంతో రొమాన్స్ నవ్వుల సుడిగాలిలో తేలిపోండి! ఆకర్షణీయమైన నట త్రయం శ్రీ సింహా కోడూరి, చిత్రా శుక్లా మిషా నారంగ్ నటించిన ఈ చిత్రం ప్రేమ, హాస్యం ఊహించని మలుపుల సమ్మేళనాన్ని అందిస్తుంది. వరుడు తన పెళ్లి రాత్రి ఒక్కసారిగా డీలాపడిపోవడం, మిమ్మల్ని కట్టిపడేసే ఘటనలు, ఉల్లాసకరమైన సంఘటనలతో కూడిన సన్నివేశాలతో వీక్షకులకు ఆహ్లాదాన్ని అందిస్తూ కథనం కొనసాగుతుంది. దాని చమత్కారమైన కథాంశం, శక్తివంతమైన సినిమాటోగ్రఫీ వీనులకు విందు అందించే సౌండ్‌ట్రాక్‌తో, తెల్లవారితే గురువారం నాన్-స్టాప్ వినోదాన్ని వాగ్దానం చేస్తుంది. ఈ సినిమాను ఇస్ రాత్ కీ సుబహ్ నహీ పేరిట హిందీలోకి డబ్ చేశారు. కనుక, తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ఈ ఆధునిక రొమాంటిక్ కామెడీని ఆస్వాదించేందుకు పాప్‌కార్న్‌ని తింటూ, సర్వీస్ నంబర్ 350ను (టాటా ప్లేలో మాత్రమే) ట్యూన్ చేయండి.

**జీవిత కథలో ఒక భాగం**

కామెడీ, రొమాన్స్ డ్రామా ఆకర్షణీయమైన సమ్మేళనంగా తెరకెక్కించిన తెల్లవారితే గురువారం కథాంశాన్ని పరిశీలిస్తే తన పెళ్లి రాత్రికి పారిపోవాలని ధైర్యంగా నిర్ణయం తీసుకున్న వరుడు వీరూ చుట్టూ ఒక మరపురాని కథను అల్లారు. అతను డీలా పడిపోయే సందర్భంలో ప్రారంభమయ్యే గందరగోళం, హాస్యం ఆశ్చర్యకరమైన ఆవిష్కరణల సుడిగుండంలో కథ వేగంగా ప్రారంభమవుతుంది. విపరీతమైన తత్వాన్ని ప్రదర్శించే పాత్రలతో కలిసి వీరూ ప్రయాణిస్తున్నప్పుడు హాస్య ఉద్విగ్న సన్నివేశాల శ్రేణిని ఎదుర్కొంటున్న సమయంలో అతను ఆకస్మికంగా తప్పించుకోవడం వెనుక ఉన్న నిజమైన ఘటనలు వరుసగా ఒకదాని అనంతరం మరొకటి వెలుగులోకి వస్తాయి. ఈ చిత్రం ప్రేమ, సంబంధాలు నిబద్ధత బరువు అన్వేషణతో ప్రేక్షకులను ఆకర్షించే భావోద్వేగ లోతుతో తేలికపాటి హాస్యాన్ని నైపుణ్యంగా సమతుల్యం చేస్తుంది.

**ప్రతిభావంతులైన తారాగణం**

ప్రతిభావంతులైన నట త్రయం శ్రీ సింహ కోడూరి, చిత్ర శుక్లా, మిషా నారంగ్ తమ పాత్రలకు ప్రాణం పోశారు. శ్రీ సింహ కోడూరి వీరూగా, వివాదాస్పద వరుడు, తన పెళ్లి నుంచి బయటపడి, గందరగోళంతో రాత్రి ప్రయాణాన్ని చేస్తున్న సమయంలో హాస్యం భావోద్వేగాల మధ్య ఉన్న సున్నితమైన అంశాలను అత్యద్భుతంగా పోషించాడు. పెళ్లి చేసుకునే వధువు మధుగా చిత్రా శుక్లా నిరాశ దుర్భలత్వాన్ని ప్రామాణికత గాఢతను ప్రదర్శిస్తూ ఆమెను కథలో అంతర్భాగంగా చేసింది. కృష్ణవేణిగా మిషా నారంగ్ అద్భుతమైన నటనను కనబరిచారు. వీరూతో ఉన్న బంధం అతని కష్టాలకు అదనపు సంక్లిష్టతను జోడించింది. ముగ్గురు నటుల మధ్య సహజ కెమిస్ట్రీ హాస్య భావోద్వేగ బీట్‌లను మెరుగుపరుస్తుంది. కథను చక్కగా, హృదయానికి హత్తుకునేలా చేస్తుంది.

**విజువల్స్ దర్శకత్వం**

కళ్లకు విందు అందించేలా సురేష్ రగుతు అందించిన సినిమాటోగ్రఫీ, నూతన దర్శకుడు మణికాంత్ గెల్లి నైపుణ్యంతో కూడిన దర్శకత్వంలో తెల్లవారితే గురువారంను తాజాగా, దృశ్యపరంగా అద్భుతమైన శైలిని కలిగి ఉంది. రగుతు శ్రమించి తీసిన సినిమా రంగురంగుల సెట్టింగ్‌లు ఉల్లాసమైన వాతావరణాన్ని సంగ్రహిస్తుంది. డైనమిక్ షాట్‌లు కథలోని చమత్కారమైన స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబించే సృజనాత్మక కోణాలను ఉపయోగిస్తుంది. చలనచిత్ర గమనాన్ని ప్రభావవంతంగా నిర్వహించేటప్పుడు తేలికపాటి స్వరాన్ని కొనసాగించగల సామర్థ్యాన్ని గెల్లి తన దర్శకత్వంతో నిరూపించుకున్నారు. వేగవంతమైన కథనం కథను మరింత ఆకర్షణీయంగా ఉండేలా చేస్తూ, హాస్యం శృంగారాన్ని సజావుగా మిళితం చేస్తుంది. ఈ ఎలిమెంట్స్ కలిసి, వినడానికి ఎంత ఆనందాన్ని కలిగించే విధంగా ఒక ఆకర్షణీయమైన చలనచిత్రాన్ని తెరకెక్కించాయి.

**కాల భైరవ సంగీతం**

బాహుబలి సిరీస్‌లో పనిచేసి గుర్తింపు దక్కించుకున్న ప్రతిభావంతులైన కాల భైరవ స్వరపరిచిన ఈ చిత్రం సౌండ్‌ట్రాక్, సినిమా మొత్తం అనుభవాన్ని ఎలివేట్ చేయడంలో కీలక పాత్రను పోషిస్తుంది. అతని కంపోజిషన్‌లు సమకాలీన లయలతో ఆకర్షణీయమైన శ్రావ్యతలను మిళితం చేస్తాయి. చలనచిత్రం తేలికైన శృంగార సారాన్ని సంపూర్ణంగా సంగ్రహిస్తాయి. చిత్రంలోని మెల్లగా మెల్లగా, అరే ఏం అయ్యిందో ఏమో మనసుకి హానికరం అమ్మాయే వంటి ప్రసిద్ధ పాటలు కేవలం వినోదాన్ని పంచడమే కాదుబీ అవి కథనం మొత్తం కథనాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు భావోద్వేగ క్షణాలను మెరుగుపరచడానికి కూడా ఉపయోగపడతాయి. సాంప్రదాయిక అంశాలను ఆధునిక సౌండ్‌లతో కలపడంలో కాల భైరవకు ఉన్న నేర్పు ఆకట్టుకునే వాతావరణాన్ని సృష్టిస్తుంది. తద్వారా సినిమాలో ప్రేక్షకులు మరింత లీనమయ్యేలా చేస్తుంది.

ది తెల్లవారితే గురువారం మాయాజాలాన్ని కనుగొనండి! టాటా ప్లే సౌత్ టాకీస్, ఛానెల్ 350లో మీ కోసం ఎదురుచూసే ఆకర్షణీయమైన కథనం అత్యుత్తమ ప్రదర్శనలను ఆస్వాదించండి!

## ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో తన ఆదాయం రూ.674 కోట్లకు చేరుకుంది





**న్యూఢిల్లీ-నవభూమి:** ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ తన బలమైన వృద్ధి బాటలో ముందంజలోకి వెళుతూ, 30 సెప్టెంబరు 2024తో ముగిసిన రెండవ త్రైమాసికంలో ఏకీకృత ఫలితాలను ప్రకటించింది. బ్యాంక్ త్రైమాసిక ఆదాయం రూ.674 కోట్లు కాగా గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చితే 58% గత త్రైమాసికంతో పోల్చితే 10% పెరిగింది. బ్యాంక్ నికర లాభాలు రూ.11.2 కోట్లు కాగా, ఏడాది నుంచి ఏడాదికి పోల్చితే ఇది 45% వృద్ధి చెందింది. ఏడాది నుంచి ఏడాదికి పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 87% వృద్ధితో రూ.76.1 కోట్లకు చేరుకుంది.

ఈ మైలురాయిలో, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ నెలవారీ లావాదేవీల వినియోగదారు సంఖ్య 102 మిలియన్లకు చేరుకోగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 76% వృద్ధి చెందింది. వార్షిక స్థూల సరుకుల విలువ (%+వీఎ%) 40 బిలియన్ అమెరికన్ డాలర్లను దాటగా, ఇది బ్యాంక్ డిజిటల్ సేవింగ్స్ ఖాతాలు ఇతర ఉత్పత్తులను స్వీకరించడాన్ని ప్రతిబింబిస్తుంది. వినియోగదారుల నగదు నిలువలు రూ.2,950 కోట్లు కాగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 43% వృద్ధి చెందింది.

ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ డిజిటల్ ప్రతిపాదనలను దృఢంగా స్వీకరించడం ద్వారా ఈ వృద్ధి కొనసాగుతుండగా, రోజువారీ లావాదేవీల కోసం దాని డిజిటల్ సురక్షిత ఖాతాను ఎంచుకున్న వినియోగదారుల సంఖ్య పెరుగుతోంది. పట్టణ రవాణా విభాగంలో బ్యాంక్ అగ్రగామిగా నిలవడంతో పాటు గ్రామీణ భారతదేశంలో తన నాయకత్వ స్థానాన్ని నిలబెట్టుకుంది.ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ అనుబ్రత బిశ్వాస్ మాట్లాడుతూ, "ఈ ఫలితాలు డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో కీలక ప్లేయర్‌గా మా స్థానాన్ని చాటి చెబుతుండగా, ఇక్కడ మేము భారతదేశంలో ఐదవ అతి పెద్ద మొబైల్ బ్యాంక్‌గా ఉన్నాము. మా డిజిటల్ సొల్యూషన్స్ సెక్యూరిటీ ఫీచర్‌లను వేగంగా స్వీకరించడంతో సురక్షితమైన రెండవ ఖాతా కోసం భారతదేశంలోని వినియోగదారులకు మొదటి ఎంపికగా మారింది. ఈ వృద్ధి చెల్లింపుల బ్యాంక్ మోడల్ బలాన్ని ధృవీకరిస్తుంది. ఆర్థిక చేరికను నడపడంలో భారతదేశ జనాభా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవసరాలను తీర్చడంలో దాని కీలక పాత్రను ప్రదర్శిస్తుంది" అని పేర్కొన్నారు.

ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ మూడు కీలక కస్టమర్ విభాగాలను అందిస్తుంది: అర్బన్ డిజిటల్, అండర్ బ్యాంక్డ్ ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌స్టిట్యూషన్స్. ఇది బీమా, రుణాలు పెట్టుబడి సేవల వంటి ఆఫర్‌లతో పాటు విస్తృత శ్రేణి డిజిటల్ బ్యాంకింగ్ పరిష్కారాలను అందిస్తుంది. బ్యాంక్ ఏడాదికి 8 బిలియన్లకు పైగా లావాదేవీలను ప్రాసెస్ చేస్తూ, భారతదేశంలోని ప్రముఖ మొబైల్ బ్యాంకింగ్ ప్రొవైడర్లలో ఐదవ స్థానంలో ఉంది. ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ 500,000 కన్నా ఎక్కువ పొరుగు బ్యాంకింగ్ పాయింట్లతో, తన సేవలను గ్రామీణ భారతదేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరిస్తుంది. దేశంలో అతిపెద్ద మైక్రో-క్యాష్ ప్లేయర్‌గా, బ్యాంక్ ప్రస్తుతం 4,000 మంది కార్పొరేట్ క్లయింట్‌ల భాగస్వామ్యంతో ప్రతి నెలా ?8,000 కోట్ల నగదు లావాదేవీలను డిజిటలైజ్ చేస్తోంది.

## స్వల్పంగా పెరిగిన ధరలు.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? బుధవారంతో పోల్చుకుంటే గురువారం నుంచి బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. ఇటీవల క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు బుధవారం మాత్రం స్వల్పంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 7న) ఉదయం 7.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 80, 350కి చేరింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 80, 510కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 810కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80, 360కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 73, 660కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 80, 360, రూ. 73, 660
విజయవాడలో రూ. 80, 360, రూ. 73, 660
ఢిల్లీలో రూ. 80, 510, రూ. 73, 810
ముంబైలో రూ. 80, 360, రూ. 73, 660
వడోదరలో రూ. 80, 410, రూ. 73, 590
కోల్‌కతాలో రూ. 80, 230, రూ. 73, 710
చెన్నైలో రూ. 80, 360, రూ. 73, 660
బెంగళూరులో రూ. 80, 360, రూ. 73, 660
కేరళలో రూ. 80, 360, రూ. 73, 660
పుణెలో రూ. 80, 360, రూ. 73, 660

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1,04,900
విజయవాడలో రూ. 1, 04, 900
ఢిల్లీలో రూ. 95, 900
చెన్నైలో రూ. 1, 04, 900
కోల్‌కతాలో రూ. 95, 900
కేరళలో రూ. 1, 04, 900
ముంబైలో రూ. 95, 900
బెంగళూరులో రూ. 95, 900
భువనేశ్వర్‌లో రూ. 1, 04, 900
వడోదరలో రూ. 95, 900
అహ్మదాబాద్‌లో రూ. 95, 900



# డాలర్ ముందు రుపీ వెలవెల.. రూపాయేఆల్‌టైమ్ కనిష్ఠానికి కరెన్సీ




**ముంబై-నవభూమి:** రూపాయి విలువ భారీగా పతనమైంది. బుధవారం ఒక్కరోజే ఏకంగా 22 పైసలు క్షీణించింది. ఫలితంగా ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే దేశీయ కరెన్సీ మారకపు రేటు మునుపెన్నడూ లేనివిధంగా 84.31 స్థాయికి దిగజారింది. హోరాహోరీగా జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించడంతో యూఎస్ డాలర్ ఇండెక్స్ పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే రుపీ విలువ ఆల్‌టైమ్ లో స్థాయికి పడిపోయింది. అంతర్జాతీయం మార్కెట్‌లో అన్ని ప్రధాన దేశాల కరెన్సీల విలువ ఒక్కసారిగా పెరగడం, మరోవైపు దేశీయ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్టు ఫారెక్స్ ట్రేడర్లు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. త్వరలో జరుగబోయే ఫెడ్ రిజర్వ్ ద్రవ్యసమీక్షలో వడ్డీరేట్ల కోతలుంటాయన్న అంచనాలూ దెబ్బతీసినట్టు చెప్తున్నారు. 2025లో 100 బేసిస్ పాయింట్లదాకా వడ్డీరేట్ల తగ్గింపులుండొచ్చన్న అభిప్రాయాలున్నాయి.

ఒడిదొడుకుల్లో..దాదాపుగా గత వారం రోజుల నుంచి ఊగిసలాటకు గురువుతున్న రూపాయి మారకం విలువ.. బుధవారం తీవ్ర ఒడిదొడుకులకు లోనైంది. ఉదయం ట్రేడింగ్ ఆరంభంలోనే 14 పైసల నష్టంతో 84.23 వద్ద మొదలవగా, చివరకు 22 పైసల నష్టంతో 84.31 స్థాయికి పడిపోయింది. మధ్యలో 84.15కు కోలుకున్నా నిలదొక్కుకోలేక పోయింది. సోమవారం ముగింపుతో చూస్తే మంగళవారం రుపీ 2 పైసలు బలపడి 84.09 వద్ద నిలిచింది. అయితే ఆ జోష్‌ను కొనసాగించలేకపోయింది. ట్రంప్ గెలుపుతో డాలర్ ఇండెక్స్ 1.34 శాతం ఎగిసి 104.80 వద్దకు చేరింది.

**ఆర్బీఐ జోక్యం అవసరం**

రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠానికి పతనమైన నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జోక్యం లాభించగలదన్న అభిప్రాయాలు ఫారెక్స్ మార్కెట్ నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆర్బీఐ చర్యలు రుపీ విలువను తిరిగి పెంచగలవని అంటున్నారు. కాగా, గ్లోబల్ మార్కెట్లలో పెట్టుబడులకు రిస్క్ పెరగడం, కమోడిటీ ధరల్లో క్షీణత కూడా రూపాయిని బలపర్చగలదని పేర్కొంటున్నారు.



# విక్టరీ సెలబ్రేషన్స్.. ట్రంప్ ఫ్యామిలీ ఫొటోలో ఎలాన్ మస్క్



**న్యూఢిల్లీ–నవభూమి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ ఆయన ఇచ్చిన నినాదానికి అమెరికన్లు ఓట్ల వర్షం కురిపించారు. దీంతో అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. ఇక ట్రంప్ గెలుపు వెనుక అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ఉన్న విషయం తెలిసిందే. యూఎస్ ఎన్నికల సందర్భంగా తొలి నుంచి ట్రంప్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారు. ట్రంప్ గెలుపులో కీలక పాత్ర పోషించారు.ఇక ట్రంప్ గత రాత్రి గ్రాండ్ విక్టరీ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. ఫ్లోరిడాలోని మార్–ఎ–లాగో క్లబ్‌లో ఎన్నికల నైట్ పార్టీలో ట్రంప్ ఫ్యామిలీ మొత్తం ఒకచోట చేరి సంబరాలు చేసుకుంది. ఈ విక్టరీ సెలబ్రేషన్స్‌లో ఎలాన్ మస్క్ కూడా చేరిపోయారు. తన నాలుగేళ్ల కుమారుడితో.. ట్రంప్ ఫ్యామిలీతో ఫొటోలకు ఫోజులిచ్చారు . ఇందుకు సంబంధించిన ఫొటోను ట్రంప్ మనవరాలు కై ట్రంప్ సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. 'ది హోల్ స్క్వాడ్' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ ఫొటోలో ట్రంప్ భార్య మెలానియా ట్రంప్ మిస్సవడం గమనార్హం. అదే సమయంలో మస్క్ సైతం తన కుమారుడిని తన భుజాలపై ఎత్తుకుని ఉన్న ఫొటోను ఎక్స్‌లో పోస్టు చేశారు.

## పెండ్లికాని ప్రసాదులకు పెండ్లి చేస్తాం.. మహారాష్ట్ర ఎన్నికల్లో విచిత్రమైన హామీ



**ముంబై– నవభూమి:** మహారాష్ట్ర బీడ్ జిల్లాలోని పర్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ధంజయ్ ముండేపై పోటీ చేస్తున్న నేషనలిస్ట్ కాంగ్రెస్ శరద్ చంద్ర పవార్ పార్టీ అభ్యర్థి రాజేసాహెబ్ దేశ్‌ముఖ్ అబ్బాయిలందరికీ పెళ్లి చేస్తానని విచిత్రమైన హామీ ఇచ్చారు.ఆయన తన ప్రచారంలో 'నేను ఎమ్మెల్యేగా గెలిస్తే.. అబ్బాయిలందరికీ పెళ్లిళ్లు చేస్తాను. అబ్బాయిలందరికీ ఉద్యోగం ఇప్పిస్తాను' అని హామీ ఇస్తున్నారు. గతంలో రాజేసాహెబ్ దేశ్ ముఖ్ కాంగ్రెస్ బీడ్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు.

## జాకీల సాయంతో లేపిన అమ్మవారి ఆలయం..

**చెన్నై– నవభూమి:** పొన్నేరి సమీపం తిరేవేంగిడపురం గ్రామంలో కృష్ణన్ మారియమ్మన్ ఆలయం ఉంది. ఈ ఆలయంలో వినాయకుడు, ఆంజనేయుడు, దుర్గ, షణ్ముగ, కౌమారి, వైష్ణవి, మహేశ్వరి తదితర దేవతామూర్తులకు ప్రత్యేక సన్నిధులు నిర్మించారు. ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం జరిగే పూజలకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. ఆలయం సమీపంలోని రోడ్డును పునరుద్ధరించే ప్రతిసారి రోడ్డు ఎత్తు పెరుగుతోంది. దీంతో, ఆలయం రోడ్డు కంటే కిందకు వెళ్లింది.

ప్రస్తుతం పొన్నేరి పరిసర ప్రాంతాల్లో జాకీలతో సాయంతో 'లిఫ్టింగ్' విధానంలో భవనాల ఎత్తు పెంచే పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, ఈ లిఫ్టింగ్ విధానంలో ఆలయం ఎత్తు పెంచాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఓ సంస్థ సాయంతో జాకీలు ఏర్పాటుచేసి క్రమక్రమంగా లిఫ్టింట్ చేశారు. 20 రోజుల లిఫ్టింగ్‌లో ఆలయం మూడడుగుల ఎత్తు లేపారు. మరో రెండు నెలలో ఆలయంలో జీర్ణోద్ధరణ చేపట్టి కుంభాభిషేకం నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు ఆర్ఎన్ బాలాజి సర్కార్ తెలిపారు.

## భార్యపై కాంగ్రెస్ చీఫ్ "లిప్ స్టిక్" వ్యాఖ్యలు... గట్టిగా తగులుకున్న బీజేపీ నేతలు!





**న్యూఢిల్లీ– నవభూమి:** నవంబర్ 20న గిద్దర్ బాహా, బర్నాలా చబ్బేవా, డెరా బాబా నానక్ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే! ఈ సందర్భంగా... రాబోయే గిద్దర్ బాహా నియోజకవర్గంలో తన భార్య అమృత కోసం ప్రచారం చేస్తున్నారు పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా. ఈ సందర్భంగా తన భార్య గురించి ప్రస్తావిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పంజాబ్ లోని గుద్దర్ బాహా ఉప ఎన్నిక కోసం తన భార్య అమృత తరుపున ప్రచారం చేస్తున్నారు ఆ రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన భార్య ఉదయం ఆరు గంటలకు లిఫ్ స్టిక్ పెట్టుకుని బయలుదేరి మళ్లీ అర్ధరాత్రి ఇంటికి తిరిగి వస్తుందని.. కాబట్టి ఆమె వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ నేత, కేంద్రమంత్రి రవ్ నీత్ సింగ్ బిట్టూ... అమరీందర్ సింగ్ మహిళలను అగౌరవపరిచారని.. ఈ వ్యాఖ్యలు ఆయన చిల్లర మనస్తత్వాన్ని ప్రతిభింబిస్తున్నాయని.. ఇది తీవ్రంగా ఖండిచాల్సిన విషయం అని మండిపడ్డారు. ఇదే సమయంలో... ఈ వ్యాఖ్యల ద్వారా అతను మహిళలకు ఏమి చెప్పాలనుకుంటున్నారు అనిప్రశ్నించిన రవ్ నీత్ సింగ్... ఉదయం 6 గంటలకు బయటకు వెళ్లి రాత్రి 11 గంటలకు వస్తున్నారని చెప్పడంతో ఏమి సందేశం ఇస్తున్నట్లు అని అడిగారు. ఈ సమయంలో పనికి వెళ్లే మహిళలకు క్షమాపణలు చెప్పాలని.. మరో దారి లేదని అన్నారు. కాగా... లిథియానాలోని లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించడంతో.. అమరీందర్ సింగ్ రాజా వారింగ్ ఆ స్థానాన్ని ఖాళీ చేశారు. దీంతో.. గిద్దర్ బాహా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అమృత బరిలోకి దిగారు. ఈ ఎన్నికలో ఆమె.. బీజేపీ (మన్ ప్రీత్ సింగ్ బాదల్), ఆప్ (హర్దీప్ సింగ్ డిపీ థిల్లాన్) లతో పోటీ పడుతొన్నారు!

## బెంగళూరులో మెరిసిన బ్రిటన్ మాజీ ప్రధాని.. భార్యతో కలిసి కాఫీషాప్‌లో సందడి



**న్యూఢిల్లీ– నవభూమి:** బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తి తో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు.రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది.

# అమెరికా చదువుల సంగతేంటో?.. ట్రంప్ ఎన్నికతో భారతీయ విద్యార్థుల్లో ఆందోళన



**వాషింగ్టన్–నవభూమి:** అగ్రరాజ్యం అమెరికాలో ప్రభుత్వం మారగానే మన దేశంలోని ఆశావహ విద్యార్థుల్లో దడ ప్రారంభమైంది. ఉన్నత చదువుల కోసం క్యూకట్టే అమెరికాలో ట్రంప్ కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ట్రంప్ వస్తే పూర్వంలా అమెరికా వెళ్లే అవకాశాలు తగ్గిపోతాయా? విదేశీ చదువులపై ఆయన రాక ఎంత మేరకు ప్రభావం చూపుతుందన్న ప్రశ్నలు మన విద్యార్థులను వేధించడం ప్రారంభించాయి.

ట్రంప్ పాలనలో విద్యార్థి వీసాలకు ఢోకా ఉండకపోవచ్చు. కానీ ప్రత్యేకించి హెచ్1బీ వీసాలు కఠినతరం కానున్నాయి. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు మారనున్నాయి. వర్క్ వీసాలు కష్టమయ్యే అవకాశాలున్నాయి. ఇదే జరిగితే మాస్టర్స్ చదివి.. అమెరికాలో ఉద్యోగాలు చేయాలనుకుంటున్న వారిపై ఆశలపై నీళ్లు చల్లినట్లే. ట్రంప్ మొదటి నుంచి ఇతర దేశాల నుంచి వలసవచ్చే వారి కఠినమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిననాడే అక్రమ వలసలను అడ్డుకుంటామని ప్రకటించారు అయితే ఎడ్యుకేషన్ వీసాల పట్ల ట్రంప్ సానుకూలంగానే ఉంటారని.. ఇది కొంత అనుకూలమని నిపుణులంటున్నారు.

**అందరి ఆశలూ అమెరికాపైనే..**

లే ఆఫ్‌ల భయం.. ఆర్థిక మాంద్యం.. పైగా అనేక ఆంక్షలు, ఉద్యోగాల లేమి పీడిస్తున్నా మన విద్యార్థులు యూఎస్‌పైనే ఆశలు పెట్టుకుంటున్నారు. విదేశీ చదువుల కోసం అత్యధికులు అమెరికానే ఎంచుకుంటున్నారు. అమెరికా వీసాలు పొందుతున్న ప్రతి నలుగురు విదేశీ విద్యార్థుల్లో ఒక్కరు భారతీయ విద్యార్థే ఉండటం విశేషం. మన దేశంలోని 69శాతం విద్యార్థులు తమ అంతర్జాతీయ చదువులకు అమెరికానే అత్యుత్తమ గమ్యస్థానంగా భావిస్తున్నారు. 2023లో 1.40 లక్షల వీసాలను ఒక్క మన భారతీయ విద్యార్థులే పొందారు. అమెరికాలో ఉంటున్న వారిలో 18% భారతీయులేనని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. వీరిలో తెలంగాణ నుంచి 15 వేల మంది ఉంటారని అంచనా. దేశంలోని ముఖ్య నగరాలన్నింటితో పోల్చితే హైదరాబాద్ నుంచే అత్యధిక విద్యార్థులు అమెరికా చదువులపై ఉత్సుకత చూపుతున్నారు.

**ఫ్రెషర్స్‌కు వేతనాలెక్కువ..**

అమెరికాలో నైపుణ్యం గల యువతలో భారతీయులే అధికం. దీంతో పాటు ఫ్రెషర్స్‌కు మన దగ్గరితో పోల్చితే అమెరికాలో వేతనాలెక్కువ. డాలర్ ప్రభావం కూడా అధికం. దీంతో మనవాళ్లు అమెరికానే తమ మొదటి ఛాయిస్‌గా ఎంచుకుంటారు. అమెరికాలో 4500కు పైగా యూనివర్సిటీలు, 8 వేలకు పైగా కాలేజీలున్నాయి. చాలాకాలంగా అక్కడ మొత్తం సీట్లు నిండటం లేదు. మనవాళ్లు చేరితేనే వర్సిటీలు, కాలేజీల్లో సీట్లు నిండుతాయి. దీంతో స్టూడెంట్ వీసాలకు ఢోకా ఉండదని నిపుణులంటున్నారు.

**చదువులకేం ఢోకా ఉండకపోవచ్చు**

ట్రంప్ 2.0లో మూడు ప్రధానమైన అంశాలు ప్రభావితమయ్యే అవకాశముంది. విద్యార్థి వీసాలకు, చదువులకు ఢోకా ఉండకపోవచ్చు. అయితే అధిక నైపుణ్యం గల విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తారు. అమెరికాలో వర్క్ ఫోర్స్‌కు డిమాండ్ మరింత పెరగనుంది.

దీంతో హెచ్1 వీసాలు జారీ చేయాల్సి ఉంటుంది. కొత్త ప్రభుత్వం ఏం చేస్తుందన్నది భవిష్యత్తులో తేలనుంది. ఇమ్మిగ్రేషన్ దృక్కోణంలో ప్రస్తుతమున్న కోటా పద్ధతిని రద్దుచేసి, పాయింట్ బేస్డ్ సిస్టమ్‌ను తీసుకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఇష్టారాజ్యంగా ఇండ్లు కూలుస్తరా? సామాన్లు సర్దుకునే సమయమూ ఇవ్వరా?.. ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం






**న్యూఢిల్లీ– నవభూమి:** బీజేపీ పాలిత యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తప్పుబట్టింది. ఇష్టమొచ్చినట్టు పౌరుల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అన్యాయంగా ఒక పౌరుడి ఇంటిని నేలమట్టం చేసినందుకు యోగి ప్రభుత్వానికి జరిమానా విధించింది. చట్టపరమైన ప్రక్రియ పాటించకుండా ఇంటిని కూల్చివేయడాన్ని తప్పుబడుతూ ఎలాంటి గడువు ఇవ్వకుండా రాత్రికి రాత్రే పౌరుల ఇళ్లను కూల్చివేయడం సబబు కాదని పేర్కొంది.దేనికైనా చట్టపరమైన విధానాన్ని అనుసరించాల్సిందేనని స్పష్టంచేసింది. బాధితుడికి యోగి ప్రభుత్వం రూ.25 లక్షలు పరిహారంగా చెల్లించాలని, ఈ కూల్చివేతకు ఎవరెవరు బాధ్యులో నిర్ధారించడానికి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ, ఆక్రమణల తొలగింపు సమయంలో రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు అనుసరించాల్సిన మార్గదర్శకాలను సుప్రీం కోర్టు జారీ చేసింది.చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం 2020కు సంబంధించిన ఒక సుమోటో కేసును బుధవారం విచారించింది. రహదారి ఆక్రమణ ఆరోపణపై 2019లో తన ఇంటిని యూపీ ప్రభుత్వం కూల్చివేసిందని మనోజ్ టిబ్రేవాల్ ఆకాశ్ అనే వ్యక్తి సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. దీనిని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టిన ధర్మాసనం..'ఈ కేసులో ఇంటి కూల్చివేతలో ఎలాంటి చట్టపరమైన నిబంధనలు పాటించలేదు. రోడ్డు నిర్మాణంలో అక్రమాలు జరిగినట్టు తాను వార్తాకథనాన్ని ప్రచురించినందుకు ప్రభుత్వం ఈ కక్ష సాధింపునకు పాల్పడినట్టు పిటిషనర్ ఆరోపించారు. రాష్ట్రం అటువంటి చర్యకు పాల్పడటాన్ని సహించ లేము. ప్రైవేట్ ఆస్తితో వ్యవహరించేటప్పుడు చట్టాన్ని అనుసరించాలి' అని కోర్టు వ్యాఖ్యానించింది.

పౌరుల ఇళ్లలోకి ఎలా చొరబడతారు?


పిటిషనర్ ప్రభుత్వ భూమిని ఆక్రమించాడని యూపీ ప్రభుత్వం చేసిన వాదనపై కోర్టు స్పందిస్తూ 'పిటిషనర్ 3.7 చదరపు మీటర్ల భూమిని ఆక్రమించాడని మీరు అంటున్నారు. ఈ విషయంలో మేమేమీ అతన్ని వెనకేసుకు రావడం లేదు. అతని ఆక్రమణ నిజమేనని అనుకుందాం. అయినా చట్టాలను అతిక్రమించి మీరు అతడి ఇంటిని ఎలా కూలగొట్టారు? ఎవరి ఇంటిలోకైనా ఇలా చొరబడటం అధర్మం కాదా?' అని యూపీ ప్రభుత్వం తరపున హాజరైన కౌన్సిల్‌ను సీజేఐ ప్రశ్నించారు.'రాత్రికి రాత్రే ఇలా ఇళ్లు కూలగొట్టడానికి మీరు బుల్డోజర్లతో రాకూడదు. మీరు వారి కుటుంబానికి కనీసం ఎలాంటి సమయం కూడా ఇవ్వలేదు. అలాంటప్పుడు ఇంటిలో ఉన్న వస్తువుల సంగతేంటి? దేనికైనా చట్టపరమైన ప్రక్రియను అనుసరించాలి కదా?' అని ధర్మాసనంలో సభ్యునిగా ఉన్న మరో న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా ప్రశ్నించారు. కేసు వివరాలు పరిశీలిస్తే యోగి ప్రభుత్వం బాధితుడికి ఎలాంటి నోటీస్ ఇవ్వలేదని అర్థమవుతున్నదని ధర్మాసనం పేర్కొంది. తాము ఇచ్చిన మార్గదర్శకాలను తప్పక పాటించాలని సీజేఐ అన్నారు.

## ర్యాప్ సాంగ్‌కు ట్రంప్, మస్క్ స్టెప్పులేస్తే.. విక్టరీ వేళ మరోసారి వైరలవుతున్న వీడియో



**వాష్టింగన్–నవభూమి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ ఆయన ఇచ్చిన నినాదానికి అమెరికన్లు ఓట్ల వర్షం కురిపించారు. దీంతో అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టి శ్వేత సౌధంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ట్రంప్ గెలుపు వెనుక ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఉన్న విషయం తెలిసిందే. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మొదటి నుంచి తన పూర్తి మద్దతు ఇస్తూవచ్చారు. ఆయన గెలుపుకై తీవ్రంగా కృషి చేశారు. ఇప్పుడు ట్రంప్ గెలవడంతో వీరిద్దరికీ సంబంధించిన ఓ వీడియో మరోసారి వైరల్ అవుతోంది. ట్రంప మస్క్ కలిసి ఓ పాటకు స్టెప్పులేసిన వీడియో మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ పాప్ మ్యూజిక్ బ్యాండ్ 'బీ గీస్' బృందం చేసిన ర్యాప్ సాంగ్ 'స్టేఇన్ అలైవ్'అంటూ సాగే పాటకు ట్రంప్, మస్క్ కలిసి ఉత్సాహంగా స్టెప్పులేశారు. అయితే, అది నిజమైన వీడియో కాదు. కృత్రిమ మేధతో సృష్టించిన వీడియో. అధ్యక్ష ఎన్నికల వేళ ట్రంప్‌ను మస్క్ ఇంటర్వ్యూ చేసిన సమయంలో ఈ వీడియో బయటకు వచ్చింది. దీన్ని ట్రంప్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేస్తూ.. మమ్మల్ని విద్వేషించే వాళ్లు దీన్ని ఏఐ అని చెబుతారు అంటూ అప్పట్లో వ్యాఖ్యానించారు. ఇక తాజాగా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో మరోసారి ఆ వీడియో నెట్టింట దర్శనమిస్తోంది.

## అమెరికా ఎన్నికల్లో 'భారతీయం'... నెలకొల్పిన సరికొత్త రికార్డ్స్ ఇవే!






రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, శ్రీ తానేదార్, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్, సుహాస్ సుబ్రహ్మణ్యం

**వాష్టింగన్–నవభూమి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అత్యంత రసవత్తరంగా జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఈసారి భారతీయ అమెరికన్ ఓటర్ల పాత్ర కీలకంగా మారిందని చెబుతున్నారు. వీరిలో యువ ఓటర్లు ట్రంప్ కి అనుకూలంగా ఓటు వేశారనే కామెంట్లూ వినిపిస్తున్నాయి. మరోపక్క భారతీయ మూలాలున్న డెమోక్రాట్ల అభ్యర్థి కమలా హారీస్ వైపు కూడా మెజారిటీ భారతీయ అమెరికన్ ఓటర్లు నిలిచారని అంటున్నారు. ఆ సంగతి అలా ఉంటే... ఈ ఎన్నికల్లో భారతీయ అమెరికన్లు సత్తా చాటారు. ఇందులో భాగంగా... ప్రతినిధుల సభకు ఈసారి ఆరుగురు ఎన్నికయ్యారు. . అమెరికా అధ్యక్ష అభ్యర్థి ఎన్నికల్లో ఆరుగురు భారతీయ అమెరికన్లు గెలుపొందారు. వీరిలో ఐదుగురు సభ్యులు గత ఎన్నికల్లోనూ గెలిచినవారే కావడం గమనార్హం. గత కాంగ్రెస్ లో అయిదుగురు భారతీయ అమెరికన్ లు సభ్యులుగా ఉండగా.. ఈ సారి ఆ సంఖ్య ఆరుకి పెరిగింది! ఈ జాబితాలో తాజాగా సుహాస్ సుబ్రహ్మణ్యం కలిశారు! రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, శ్రీ తానేదార్, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ లు గత ఎన్నికలతో పాటు ఈసారీ విజయం సాధించగా.. ఈసారి వారితో పాటు భారతీయ అమెరికన్ న్యాయవాది సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి విజయం సాధించారు.ఈ సందర్భంగా.. వర్జీనియా నుంచే కాకుండా అమెరికాలోని తూర్పు తీర ప్రాంతం నుంచి ప్రతినిధుల సభ్యులు ఎన్నికైన తొలి భారతీయ అమెరికన్ గా చరిత్ర సృష్టించారు.

ఈయన గతంలో బరక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వైట్ హౌస్ సలహాదారుగా సేవలందించారు. ఇక మరోసారి గెలిచిన మిలిగిన ఐదుగురిలో... డాక్టర్ అమిబెరా.. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఏడోసారి విజయం సాధించగా... ఇల్లినోయా 8వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి రాజా కృష్ణమూర్తి వరుసగా ఐదోసారి గెలుపొందారు. వాషింగ్టన్ లోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ప్రమీల గెలుపొందారు. ఇదే సమయంలో... కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి రో ఖన్నా విజయకేతనం ఎగురవేశారు. అటు ప్రమీల, ఇటు రో ఖన్నాలు 2017 నుంచి తమ విజయ పరంపరను కొనసాగిస్తున్నారు. ఇక తానేదర్ మిషిగన్ లోని 13వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి వరుసగా రెండోసారి గెలుపొందారు.

## విమానం ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు వ్యక్తి యత్నం.. తర్వాత ఏం జరిగిందంటే?



**పనామా సిటీ:– నవభూమి:** గాలిలో ఎగురుతున్న విమానం ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. సిబ్బందిని కత్తితో బెదిరించి ఈ చర్యకు పాల్పడ్డాడు. అప్రమత్తమైన కొందరు ప్రయాణికులు అతడ్ని పట్టుకుని కొట్టారు. ఆ తర్వాత తాళ్లతో కట్టేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నవంబర్ 5న కోపా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం బ్రెజిల్ రాజధాని బ్రెసిలియా నుంచి పనామా రాజధాని పనామా సిటీకి బయలుదేరింది. ఆ విమానం పనామా సిటీ చేరుతుండగా ఒక ప్రయాణికుడు దురుసుగా ప్రవర్తించాడు. ఎయిర్ హోస్టెస్ వద్ద ఉన్న ప్లాస్టిక్ కత్తిని తీసుకుని ఆమెను బంధీగా చేసుకునేందుకు ప్రయత్నించాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన సిబ్బందిని తోసి ఎమర్జెన్సీ డోర్ వద్దకు వెళ్లాడు. దానిని తెరిచేందుకు ప్రయత్నించాడు.కాగా, విమాన సిబ్బంది కేకలు విన్న పలువురు ప్రయాణికులు వెంటనే స్పందించారు. కొందరు వ్యక్తులు గుంపుగా అతడి వద్దకు వెళ్లారు. ఆ వ్యక్తిని పట్టుకుని కొట్టారు. ఇంతలో సిబ్బంది తాళ్లతో అతడి చేతులు కట్టేశారు. పనామా సిటీ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండైన తర్వాత ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. దీంతో సిబ్బంది, ప్రయాణికుల సాహసాన్ని కోపా ఎయిర్‌లైన్స్ ప్రశంసించింది. కొందరు ప్రయాణికులు తమ మొబైల్ ఫోన్స్‌లో రికార్డ్ చేసిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# ట్రంప్ కుమార్తెను అంటున్న పాక్ యువతి...



**న్యూఢిల్లీ– నవభూమి:** అత్యంత ఆసక్తికరంగా జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో... డొనాల్డ్ ట్రంప్ తన తండ్రి అని.. మెలానియా తనతో సరిగా ప్రవర్తించడంలేదనే కారణంతో తన తల్లి పాకిస్థాన్ కు తనను పంపించిందంటూ ఓ యువతి మైకుల ముందుకు వచ్చిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. . ఓ పాకిస్థానీ అమ్మాయి తాను డొనాల్డ్ ట్రంప్ కుమార్తెను అని.. తాను ముస్లిం, పంజాబీ అని.. అయితే తన తండ్రి మాత్రం డొనాల్డ్ ట్రంప్ అని ఉర్దూ, హిందీ భాషల్లో పేర్కొంది! ట్రంప్ భార్య మెలానియా తనతో సరిగా ప్రవర్తించలేదనే.. తనను తన తల్లి పాకిస్థాన్‌కు పంపించేసిందని చెప్పుకొచ్చింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. ఈ వీడియోకు వేల సంఖ్యలో వ్యూస్ వస్తున్నాయి. కొత్త అధ్యక్షుడికి కొత్త కూతురు అంటూ నెటిజన్లు స్పందిస్తున్నారు. అయితే... ఈ వీడియో కొత్తది కాదని.. ఇది చాలా పాత వీడియో అని తెలుస్తోంది. వాస్తవానికి ప్రస్తుతం వైరల్ అవుతోన్న వీడియో 2018లోనిదని తెలుస్తోంది. ఈ మేరకు పాకిస్థాన్ డిజిటల్ మీడియా ఫ్లాట్ ఫారం సియాసత్ పోస్ట్ చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ వీడియో నెట్టింట సంచలనం సృష్టించించి. అయితే ఇప్పుడు మరోసారి ఈ వీడియో తెరపైకి వచ్చింది. మరోసారి వైరల్ గా మారింది.



## బుల్లెట్ ట్రంప్‌కి తగిలితే కమల చనిపోయింది : రామ్ గోపాల్ వర్మ

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ ఆయన ఇచ్చిన నినాదానికి అమెరికన్లు ఓట్ల వర్షం కురిపించారు. దీంతో అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. 538 ఎలక్టోరల్ ఓట్లలో విజయానికి కావాల్సిన 270 ఓట్లను ట్రంప్ సాధించారు. బుధవారం రాత్రి 11 గంటల సమయానికి ట్రంప్‌నకు 294 ఎలక్టోరల్ ఓట్లు దక్కగా, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 223 ఓట్లు సాధించారు. మొత్తంగా ట్రంప్ 50.9 శాతం ఓట్లు దక్కించుకోగా, కమలా హారిస్ 47.4 శాతం ఓట్లు సాధించారు. అయితే ట్రంప్ సాధించిన విజయం పట్ల ఒక సెటైరికల్ పోస్ట్ పెట్టాడు టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ.ట్రంప్ విజయంపై స్పందిస్తూ.. బుల్లెట్ ట్రంప్‌కి తగిలితే కమల చనిపోయింది అంటూ వ్యంగంగా ఎక్స్‌లో రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అమెరికా ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ నగరంలో ప్రసంగిస్తుండగా అతడిపై ఒక వ్యక్తి కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ఈ కాల్పులు జరుపగా.. ఈ ఘటనలో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది. దీంతో ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నాడు.




## తండేల్.. సాయి పల్లవిపై పెద్ద బాధ్యతే!

అమరన్ విషయంలో కూడా అదే జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఆ మూవీతో ఓ రేంజ్ లో అలరిస్తున్నారు నేచురల్ బ్యూటీ సాయి పల్లవికి ఎలాంటి క్రేజ్ ఉందో స్పెషల్‌గా చెప్పనక్కరలేదేమో! అందం, అభినయంతో ఓ రేంజ్ లో ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. ఎన్ని ఆఫర్లు వచ్చినా తనకు నచ్చితేనే గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. తన మూవీ సెలక్షన్ విషయంలో కుండబద్దలు కొట్టేలా మేకర్స్ కు చెప్పేస్తానని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అమరన్ విషయంలో కూడా అదే జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఆ మూవీతో ఓ రేంజ్ లో అలరిస్తున్నారు. దివంగత మేజర్ ముకుంద వరద రాజన్ జీవిత కథ ఆధారంగా రాజ్ కుమార్ పెరియస్వామి తెరకెక్కించిన అమరన్ లో కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ లీడ్ రోల్ పోషించారు. ఆయన సతీమణి ఇందు రెబెకా వర్గీస్ పాత్రలో సాయి పల్లవి యాక్ట్ చేశారు. తన పాత్రలో ఒదిగిపోయి.. థియేటర్స్‌కు వచ్చిన ప్రేక్షకులను కన్నీరు పెట్టిస్తున్నారు. అదే సమయంలో మూవీకి క్రౌడ్ పుల్లర్‌గా మారారు. సినీ ప్రియులను రిపీటెడ్ మోడ్‌లో రప్పిస్తున్నారు. శివ కార్తికేయన్ కు కోలీవుడ్ లో మంచి క్రేజ్ ఉండడంతో అక్కడ అమరన్ భారీ కలెక్షన్స్ సాధించడం కామనే. కానీ తెలుగులో మాత్రం సాయి పల్లవి మూవీగానే అంతా ట్రీట్ చేస్తున్నారు. సినిమాను ఓ రేంజ్‌లో ఆదరిస్తున్నారు. ఓ విషయంలో బాయ్ కాట్ సాయిపల్లవి అంటూ ట్రెండ్ చేసినవాళ్ళే ఇప్పుడు ఆమెను కొనియాడుతున్నారు. అదే సమయంలో సాయి పల్లవి.. ప్రస్తుతం బాలీవుడ్‌లో రామాయణ, టాలీవుడ్‌లో తండేల్ చిత్రాలు చేస్తున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన కొందరు మత్స్యకారుల నిజజీవిత ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్‌లో సాయి పల్లవి అచ్చ పల్లెటూరి అమ్మాయి రోల్‌లో నటిస్తున్నారు. నాగ చైతన్య సరసన యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఆమెకు సంబంధించి మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ అందుకుంది. సాయిపల్లవి మరోసారి తన పాత్రలో ఒదిగిపోయినట్లు కనిపించారు. దీంతో మూవీ టీమ్.. ఆమెపై గట్టి నమ్మకం పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్.. సాయి పల్లవి కోసం స్పెషల్‌గా మాట్లాడారు. తన స్పీచ్‌లో అనేక సార్లు ఆమె పేరు ను ప్రస్తావించారు. దాంతోపాటు డైరెక్టర్ చందూ మొండేటి సాయి పల్లవి రోల్‌ను స్పెషల్‌గా తీర్చి దిద్దినట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. దీంతో నాగచైతన్యపైనే కాదు.. సాయి పల్లవిపై కూడా మేకర్స్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్ల బాధ్యత వేసినట్లు తెలుస్తోంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



## నో రెస్ట్.. అప్పుడే సూర్య 44, సూర్య 45 సినిమాల అప్‌డేట్స్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . సూర్య 42వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. కంగువ నవంబర్ 14న తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదలవుతుండగా.. ప్రస్తుతం సూర్య కంగువ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడని తెలిసిందే.సూర్య టీం ఇప్పటికే కోచి, చెన్నైలో గ్రాండ్‌గా ప్రమోషన్స్ నిర్వహించింది. నేడు హైదరాబాద్‌లో తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనుంది. కాగా ఈ సినిమా విడుదల కాకముందే సూర్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రెండు సినిమాల అప్‌డేట్స్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. సూర్య కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్‌లో నటిస్తోన్న సూర్య 44 చిత్రీకరణ పూర్తయిం ది. మరోవైపు సూర్య 45 షూటింగ్ కూడా మొదలయ్యే టైం వచ్చేసింది.తాజా టాక్ ప్రకారం ఈ మూవీ చిత్రీకరణ నవంబర్ 18న కోయంబత్తూరులో షురూ కానుంది. సూర్య 45 మూవీ భక్తి నేపథ్యంలో సాగే ఫాంటసీ సినిమాగా రానున్నట్టు సమాచారం. మొత్తానికి కంగువ విడుదలైన తర్వాత నో రెస్ట్ అంటూ చెప్పకనే చెబుతూ ప్రేక్షకులు, అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు సూర్య.

## మండే ఎండలో సికిందర్ బ్యూటీ మరింత హీటెక్కించేలా!



బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నె ట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి. హీటెక్కించే ఘాటు ఫోజులతో కుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు భగ భగ మండే ఎండలో నలుపు చీరలో తళుక్కున మెరిసింది. ప్రకాశ వంతమైన ఎండ తీవ్రతకు షామా స్కిన్ టోన్ మరింత మెరిసిపోతుంది. భానుడి భగ భగ మధ్య అంత్యంత కష్టమైన ఫోటో సెషన్ ఇది. ఓ వైపు సూర్యారావు ప్రతాపం..మరోవైపు ఆ వేడి కారణంతో చీర మరింత పొగలు కక్కడం మధ్య ఫోటో షూట్ అంటే కత్తి మీద సాము లాంటింది. అయినా సికిందర్ బ్యూటీ ఎలివేషన్ పరంగా ఏమాత్రం తగ్గలేదు. సొగసరి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. పవిట అంచును అల్లా చేతితో గాల్లోకి ఎత్తి నవ్వుతూ కెమారాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నె ట్టింట వైరల్ గా మారాయి. ఈ ఫోటోకి ఇలా ట్యాగ్ లైన్ ఇంచ్చింది. మెయిన్ తేర్రీ రాహి, జమీన్ చల్నే లగీ అంటూ లవ్ సింబల్స్ జోడించింది. శామా చీరందానికి యువత ఫిదా అవుతుంది. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మన్‌ది డెడ్లీ పార్ట్‌బస్తీదూమ్ ధడాకాకాంట్రాస సెక్సాహోలిక్ లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన బైపాస్ రోడ్ రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి కొత్త అవకాశాలేవి అందుకోలేదు.

## మధురానగర్ హనుమాన్ ఆలయంలో జాన్వీ కపూర్ ప్రత్యేక పూజలు



అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ కు దైవ భక్తి అధికమే. తరచూ ఆలయలకు వెళుతుంటుంది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని క్రమం తప్పకుండా దర్శించుకుంటుంది. అదీ మెట్ల మార్గంలో నడుకుంటూ వెళ్లి శ్రీవారిని దర్శించుకోవడం మనం తరచూ చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆమె హైదరాబాద్‌లోని మధురా నగర్ ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. అరగంట సేపు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్వీతో సెల్ఫీలు, ఫొటోలు తీసుకోవడానికి స్థానికులు పోటీ పడ్డారు.జాన్వీ కపూర్ తెలుగులో నటించిన తొలి సినిమా దేవరతో భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన మంచి వసూళ్లను సాధించింది. తాజాగా తెలుగులో మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ సరసన నటించడానికి సిద్ధమవుతున్నారు. మరో బంపరాఫర్ ఆమె తలుపు తట్టినట్లు తెలుస్తున్నది. తమిళంలో సూపర్‌హిట్ అయిన ఈరం (వైశాలి) సినిమా హిందీ రీమేక్‌కు జాన్వీ ఓకే చెప్పినట్లు సినీవర్గాల టాక్. 2009లో విడుదలైన ఈ తమిళ సినిమాను డైరెక్టర్ శంకర్ నిర్మించగా, అరివళగన్ దర్శకత్వం వహించారు.
హిందీ రీమేక్‌లో జాన్వీ కపూర్ ప్రధాన పాత్ర పోషించబోతున్నట్లు సమాచారం. దీనిద్వారా ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్ పరమహంస దర్శకుడిగా పరిచయం కానున్నారు.

## కెప్టెన్ మీద కోపంతో.. మైదానం విడిచి వెళ్లిన విండీస్ బౌలర్



**కెన్సింగ్టన్-నవభూమి:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడవ వన్డేలో .. వెస్టిండీస్ బౌలర్ అల్జరీ జోసెఫ్ ఆ జట్టు కెప్టెన్ శాయ్ హోప్‌పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇన్నింగ్స్ మూడవ ఓవర్‌లో బౌలింగ్ చేసిన తర్వాత.. కెప్టెన్ మీద కోపంతో మైదానం వదిలి వెళ్లాడు. ఫీల్డింగ్ విషయంలో కెప్టెన్ హోప్, బౌలర్ జోసెఫ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. వాస్తవానికి ఆ ఓవర్‌ను మెడిన్‌గా వేసినా.. కెప్టెన్ మీద ఆగ్రహంతో జోసెఫ్ .. మైదానం వదిలి డగౌట్‌కు వెళ్లిపోయాడు. ఫీల్డింగ్‌ను అమర్చడంలో కెప్టెన్ హోప్ నిర్ణయాలను జోసెఫ్ తప్పుపట్టాడు. ఓ ఓవర్ పాటు అతను నిరసన వ్యక్తం చేశాడు. ఆ సమయంలో పది మంది ఆటగాళ్లు మాత్రమే విండీస్‌కు ఫీల్డింగ్ చేశారు. ఒక ఓవర్ తర్వాత జోసెఫ్ మళ్లీ జట్టుతో కలిసి చేరాడు. కీలకమైన మూడవ వన్డేలో విండీస్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బ్రాండన్ కింగ్, కీసీ కార్టీలు సెంచరీలు నమోదు చేశారు. దీంతో విండీస్ 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్నది.

## విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి భూమి పూజ చేసిన పీవీ సింధు



**విశాఖ-నవభూమి:** విశాఖలో బ్యాడ్మింటన్ అకాడమీకి స్టార్ ప్లేయర్ పీవీ సింధు భూమి పూజ చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అకాడమీ నిర్మాణానికి తన తల్లిదండ్రులతో కలిసి గురువారం ఉదయం భూమి పూజ చేశారు. పనులు త్వరగా చేపట్టి ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా పీవీ సింధు తెలిపారు.
ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చినట్లు వివరించారు. ఈ అకాడమీ ద్వారా ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అకాడమీకి సంబంధించిన అన్ని వివరాలూ త్వరలోనే వెల్లడిస్తామని ఈ సందర్భంగా పీవీ సింధు వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం పీవీ సింధుకు విశాఖపట్నంలోని పెదగదిలి కూడలి సమీపంలో భూమి కేటాయించిన విషయం తెలిసిందే.

## విఫలమైన కేఎల్ రాహుల్.. ఇండియా-ఏ 161 ఆలౌట్



**మెల్‌బోర్న్-నవభూమి:** ఆస్ట్రేలియా-ఏతో మెల్‌బోర్న్‌లో జరుగుతున్న రెండవ అనధికార టెస్టులో.. ఇండియా-ఏ జట్టు కేవలం 161 పరుగులకే ఆలౌటైంది. కీపర్ ధ్రువ్ జురల్ అత్యధికంగా 80 రన్స్ చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన కేఎల్ రాహుల్(%ఖూ ఘుష్టబశ్రీ%) కేవలం నాలుగు రన్స్ చేసి నిష్క్రమించాడు. స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో అతను ఔట్ అయ్యాడు. త్వరలో భారత్‌తో జరగనున్న అయిదు టెస్టుల సిరీస్‌కు ఆస్ట్రేలియా తరపున స్కాట్ బోలాండ్ ఎంపికయ్యాడు. కేఎల్ రాహుల్‌తో పాటు ఇండియా టెస్టు జట్టుకు ఎంపికైన బెంగాల్ కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ డకౌట్ అయ్యాడు.
ట్టన్ రోహిత్ శర్మ స్థానంలో ఈశ్వరన్ అందుబాటులో ఉంటాడు. ఇండియన్ బ్యాటర్లలో పడిక్కల్ 26, నితీశ్ కుమార్ రెడ్డి 16, జురల్ 80, ప్రసిద్ధి కృష్ణ రన్స్ చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైఖేల్ నీసర్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. మరో బౌలర్ బ్యూ వెబ్‌స్టర్‌కు మూడు వికెట్లు దక్కాయి. ఈశ్వరన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మంచి రికార్డు ఉన్నది. 100 మ్యాచుల్లో అతను 27 సెంచరీలు చేశాడు. 49.90 సగటుతో అతను బ్యాటింగ్ చేస్తాడు. ఇక మిడిల్ ఆర్డర్‌లో ఆడే రాహుల్.. ఇండియా ఏ మ్యాచ్‌లో మాత్రం ఓపెనర్‌గా దిగాడు. ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాపై గతంలో

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**